కరీంనగర్ వార్త
శుక్రవారం 4, నవంబర్ 2022 16 పేజీలు

## వ్యాధుల నుంచి రక్షణకు టిడి వ్యాక్సిన్ తప్పనిసరి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



8లో...

## ప్రధాని పర్యటన

# ఖరారు

## 12న రామగుండం రాక





ఏర్పాట్లపై నిమగ్నమైన అధికార యంత్రాంగం

చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో నేడు సమావేశం

2లో...

**గోదావరిఖని, ప్రభాతవార్త:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోది రామగుండం పర్యటన ఖరారయ్యింది. ప్రధాన మంత్రి ఈ నెల 12వ తేది సోమవారం నాడు రామగుండంకు వచ్చి రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్సిఎల్)ను జాతికి అంకితం చేయనున్నారు. ఈ మేరకు శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం బూరుగుల రామక్రిష్ణరావు (బిఆర్కె) భవన్‌లో బిఎంఓ ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి వచ్చిన సమాచారంపై చర్చించనున్నారు. రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఈ సమావేశాన్ని నిర్వహిస్తారు. ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధిపతులను, పౌర సంబంధాల అధికారులను సమావేశానికి ఆహ్వానించినట్లు తెలిసింది.

## టీబీజీకేఎస్‌లో

# ముదురుతున్న లొల్లి

రెండు నెలల క్రితం రామగిరి గెస్ట్‌హౌస్‌లో
నేడు సోషల్ మీడియా గ్రూపుల్లో

2లో



(ఫైల్ ఫోటో)

**రామగిరి, నవంబర్03, ప్రభాతవార్త:** సింగరేణి గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ ఆర్జీ3 ఏరియాలోని నాయకుల్లో గ్రూపుల లొల్లి రోజురోజుకు ముదురుతోంది. దానికి నిదర్శనమే గత రెండు నెలల క్రితం రామగిరి గెస్ట్‌హౌసులో ఒక్కరిపైకి ఒక్కరు మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. అయితే ఈ మాటల యుద్ధం కాస్తా కుదుటపడింది అనుకునే లోపే మళ్లీ గురువారం సోషల్ మీడియాలో లొల్లి మొదలైంది. దీంతో సోషల్ మీడియా గ్రూపుల్లో ఉన్న కార్మికులు, కార్మిక (యువ) నాయకులు అసహనానికి గురౌతున్నారు. ఈ బుధవారం రామగుండం డివిజన్‌లోని మూడు ఏరియాల్లోని నాయకులతో గోదావరిఖనిలో జరిగిన గుర్తింపు సంఘం అధ్యక్షులు, జనరల్ సెక్రటరీల అధ్యక్షతన (రీజియన్ స్థాయి) స్ట్రక్చర్ మీటింగ్‌కు ఆర్జీ3 ఏరియాలోని పూర్తి స్థాయిలో (కమిటీల్లో) సెంట్రల్, జీయం మైన్, ఫీట్, బ్రాంచ్, వర్క్‌మేన్ తదితర కమిటీల్లో వివిధ హోదాల్లో పని చేస్తున్న నాయకులతో మాత్రమే మీటింగ్ పెట్టడమే ఈ లొల్లికి కారణంగా తెలుస్తోంది.

## ధరణి ఆర్జీలను వేగంగా

# పరిష్కరించాలి

- కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ వేగవంతం చేయాలి
- పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ధరణి ఆర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి అధికారులతో జూమ్ వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి సమీక్ష సమావేశం నిర్వహించారు.



2 లో..

## ఎన్‌క్వాస్ సర్టిఫికెట్ పొందేలా కృషి చేయాలి

- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**వేములవాడ, ప్రభాతవార్త :** కోనరావుపేట, కొదురుపాక, సిరిసిల్ల పట్టణం సుందరయ్య నగర్ ఆరోగ్య కేంద్రాలు ఎన్‌క్వాస్ (నేషనల్ క్వాలిటీ అష్యురెన్స్ స్టాండర్డ్) సర్టిఫికెట్ పొందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం బోయినపల్లి మండలం కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించి ఎన్‌క్వాస్ గుర్తింపు కోసం తీసుకోవల్సిన చర్యలపై వైద్యశాఖ అధికారులతో చర్చించారు.



2 లో..

# ఖరారైన ప్రధాని పర్యటన

మొదటి పేజీ తరువాయి...



రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్ యూనిట్‌ను జాతికి అంకితం చేసేందుకు వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్‌లోని విమానాశ్రయంలో ప్రత్యేక విమానంలో వచ్చి అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా రామగుండం ఎన్టీపీసీకి రానున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఇప్పటికే ఎన్టీపీసీ హెలిప్యాడ్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, రామగుండం పోలీస్ కమిషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులు తనిఖీ చేశారు. ప్రధానిపర్యటన ఖరారు కాగానే అన్ని జాగ్రత్తలు చేపట్టేందుకు అధికార యంత్రాంగం రంగంలోకి దిగింది.

# రైల్వే బ్రిడ్జ్ పనులు వేగవంతం చేయాలి

## ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఫాతిమాలో నూతనంగా నిర్మిస్తున్న ఆర్ఓ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా దాస్యం మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో అనేక నిర్మాణాలు చేస్తున్నారని అన్నారు. 40 ఏండ్లుగా పరిష్కారం కానీ సమస్యలకు పరిష్కారం చేశారని చెప్పారు. ప్రజల సౌకర్యం కోసం రాబోవు 40 ఏండ్ల కోసం ఆర్వో బ్రిడ్జ్ నిర్మాణం చక చక పనులు సాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్వోబి నిర్మాణం కోసం రూ.78 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఫాతిమా సర్కిల్లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ పనుల కోసం రూ.55లక్షలు మంజూరు కావడం జరిగిందన్నారు. ప్రభుత్వ చీఫ్ వెంట హన్మకొండ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, మున్సిపల్ కమీషనర్ ప్రావీణ్య అధికారులున్నారు.

# టీబీజీకేఎస్‌లో ముదురుతున్న లొల్లి

మొదటి పేజీ తరువాయి...

అయితే రామగుండం డివిజన్‌లోని ఆర్జీ3 ఏరియాలోని ఓ సోషనల్ మీడియాలో (రీజియన్ స్థాయి) స్ట్రక్చర్ మీటింగ్‌కు రెసిడెన్సీయల్ కమిటీ, జీయం కమిటీల్లోని కొందరు, అలాగే తదితర కమిటీల్లో కొనసాగుతున్న నాయకుల్లోంచి సోషల్ మీడియాల్లో వ్యతిరేక పోస్టుల లొల్లి మొదలైంది. అంతే కాదు దీంతో గుర్తింపు సంఘంలోని కొందరు యువనాయకుల్లోంచి, సీనియర్ నాయకుల్లోంచి మాకు ఆహ్వానం లేనప్పుడు మేం సంఘంలో ఎందుకు మాకు పదవులు ఎందుకని, పదవులు లేని వారిని పిలిచి పదవులు ఉన్నవారికి వెన్నుచూపారని అసంతృప్తి వ్యక్తమైతోంది. వారికే పదవులు





(దాచిన చిత్రం)

కట్టబెట్టండని గ్రూపుల్లో పోస్టులు మోగుతున్నాయి. అయితే రామగిరి మండలంలోని ఆర్జీ3 ఏరియాలోని గుర్తింపు సంఘం నాయకుల్లో గత రెండు నెలల క్రితం రామగిరి గెస్ట్‌హౌసులో ఒక్కరిపైకి ఒక్కరు మాటయుద్ధంతో మొదలైనా ఈ అంతర్గత విభేదాలు నేడు సోషల్ మీడియాలో మొదురుతున్న వ్యతిరేక పోస్టుల లొలి రేపటి రోజుల్లో ఆర్జీ3 ఏరియాలోని గుర్తింపు సంఘంలో ఏం జరుగనున్నదో.? నాయ కులేవ్వరు ఎటూవైపు వెళ్లడం జరుగుతుందో.? ఆకాశంలోని చంద్రుని పక్కనున్న చుక్కలు ఎటూవైపు రాలుతాయో సింగరేణి కార్మిక ఎన్నికలే నిర్ణయించాలి,

**అధిష్టానం ఆదేశాల మేరకు నాయకుంతా కలిసి పని చేయాలి..: గౌతం**

సింగరేణి గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ అధిష్టానం ఆదేశాలతో మాత్రమే ఆర్జీ3 ఏరియాలోనే కాదు రామగుండం డివిజన్‌లోని మూడు ఏరియాలోని సెంటల్, మైన్, సేఫ్టీ, ఫీట్, బ్రాంచ్‌ల్లో పని చేస్తున్న నాయకులను మాత్రమే ఈ (రీజియన్ స్థాయి) స్ట్రక్చర్ మీటింగ్‌కు ఆహ్వానం ఉన్నది. దాని మేరకు ఆర్జీ3 ఏరియాలోని నాయకులతో వెళ్లడం జరిగిందని ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య అన్నారు. అదే విధంగా అధిష్టానం ఆదేశాల మేరకు నాయకుంతా కలిసి పని చేయాలని అన్నారు. బుధవారం జరిగిన సమావేశంలో లేని కమిటీలోని నాయకులతో మారో మారు సమావేశంను వెనక ముందు నాయకత్వం పెడుతుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరు గుర్తించాలే తప్పా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టవద్దన్నారు. అందరు కలిసి రాబోయ్యే రోజుల్లో యూనియన్‌ను గెలిపించడకు అధిష్టానం ఆదేశాల మేరకు నాయకుంతా కలిసి పని చేయాలి ఆర్జీ3 ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య అన్నారు.

# ఎంబిబిఎస్‌లో సీట్లు సాధించిన ఇద్దరు బాలికలు





చిట్యాల, నవంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని బావుసింగ్‌పల్లి, అందుకుతండా గ్రామాలకు చెందిన ఇద్దరు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వసుపుల శ్రావ్య, హట్కార్ తిరుమల అనే బాలికలు ఎంబిబిఎస్‌లో సీట్లు సంపాదించి చిట్యాల మండలకీర్తిని చాటారు. సమాచారం తెలుసుకున్న మండల ప్రజలు బాలికలను ప్రశంసలతో ముంచెత్తారు. భావుసింగ్‌పల్లి గ్రామానికి చెందిన వసుపుల రమాదేవి-శ్రీనివాస్ దంపతులకు శ్రావ్య మొదటి కుమార్తె.మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన శ్రావ్య ప్రాథమిక విద్యను జడలపేటలోని శ్రీసాయి విద్యాలయంలో అభ్యసించింది. పదవ తరగతి వరకు హసన్‌పర్తిలోని శ్రీగురుదత్త హైస్కూల్లో పూర్తి చేసి, ఇంటర్ విద్యను హన్మకొండలోని ఎసఆర్ కాలేజీలో పూర్తి చేసినట్లు తెలిపారు. ఎంసెట్లో 512మార్కులు సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గవర్నమెంట్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటును కైవసం చేసుకుంది. అలాగే అందుకుతండా గ్రామానికి చెందిన హట్కార్ తిరుమల అనే గిరిజన బాలిక నిరుపేద కుటుంబంలో జన్మించింది. చదువుకు పేదరికం అడ్డుకాదని నిరంతరం శ్రమించి ఇంటర్ పూర్తి చేసింది. ఎంసెట్లో 447మార్కులు సాధించి మహబూబాబాద్ గవర్నమెంట్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. దీంతో కళశాల యాజమాన్యం బాలికలను శాలువాలతో సత్కరించారు. ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్, సర్పంచ్‌లు దామరబోయిన నారాయణ రావు, భాస్కర్, మండల ప్రజలు, బాలికలను అభినందించారు.

# ఎన్‌క్వాస్ సర్టిఫికెట్ పొందేలా కృషి చేయాలి

మొదటి పేజీ తరువాయి...



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి ఫీల్డ్ వర్ 2, సివిల్ వర్క్, రికార్డు వర్ 2ను వారం రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్టాఫ్‌కు సంబంధించిన శిక్షణను పూర్తిచేసి నవంబర్ నెలాఖరులోగా దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎన్‌క్వాస్ గుర్తింపు దక్కితే సర్టిఫికెట్‌తో పాటు ప్రతియేటా మూడు లక్షల చొప్పున మూడు సంవత్సరాల పాటు ఆర్థిక సహకారం ప్రభుత్వం నుంచి అందనుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్‌రావు, ఎన్‌క్వాస్ మాస్టర్ ట్రైనర్ డా.తిరుపతి పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నమ్మకమే ప్రధానం

## జిల్లా కలెక్టర్ కె. శశాంక

మహబూబాబాద్, ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలు సజావుగా జరగాలంటే నమ్మకమే ప్రధానమని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డులోని యశోద గార్డెన్‌లో ధాన్యం కొనుగోలు సజావుగా చేపట్టేందుకు అధికారులకు, సిబ్బందులకు శిక్షణా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో సిబ్బంది పారదర్శకంగా జవాబుదారితనంతో పనిచేయాలని, కొనుగోలు కేంద్రాన్ని ఎట్టి పరిస్థితులలో లోతట్టు ప్రాంతాలలో ఏర్పాటు చేయరాదన్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రంలో ఎలక్ట్రానిక్ కాంటాలనే వినియోగించాలని, అదనంగా వేయింగ్ మిషన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఉదయం 10 నుండి 12 గంటల లోపు మాయిశ్చర్ మీటర్లతో తేమశాతం పరిశీలించి తేమశాతం 17 ఉంటే కొనుగోలు చేసి ధాన్యాన్ని సాయంత్రం 3 గంటలలోపే తరలించాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సరఫరా చేసే గన్ని బ్యాగులను ప్రతి కేంద్రంలో భద్రపరచాలన్నారు.

# ధరణి ఆర్జీలను వేగంగా పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి...



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాదీముబారక్,కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో అలస్యం ఎందుకు జరుగుతుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ధరణి ద్వారా ఆన్‌లైన్‌లో వచ్చిన ధరఖాస్తులను పరిష్కరించాలని తహశీల్దార్లను ఆదేశించారు.ఏ ఏ గ్రామాల్లో ఏఏ సర్వేనంబర్లు జెన్యూన్‌గా ఉన్నాయో మీసేవ ఆపరేటర్‌తో కలిసి ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి రిపోర్ట్ సమర్పించాలని అధికారులకు సూచించారు. ధరణిలో పేరుమార్పు,భూమి స్వభావం యొక్క మార్పు, భూమి వర్గీకరణ మార్పు, భూమి రకం మార్పు, విస్తీర్ణం సవరణ, మిస్సింగ్ సర్వే/సబ్ డివిజన్ నెంబర్, నోషనల్ ఖాతా నుండి పట్టా భూమిగా బదిలీ చేయడం,భూమి రకం మార్పు కోరుతూ వచ్చిన ఆర్జీలను క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి వేగంగా పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన సమస్యలు పెండింగ్‌లో లేకుండా వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ మీటింగ్‌లో అదనపు కలెక్టర్ బిఎస్.లత, కలెక్టరేట్ సూపరిం టెండెంట్లు, అధికారులు, తహశీల్దార్లు, నాయాబ్ తహశీల్దార్లు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్‌లో ప్రత్యేక
# కంటి వైద్య శిభిరం

**చొప్పదండి,ప్రభాతవార్త :**



జిల్లా అందత్వ నివారణ సమితి ఆద్వర్యంలో ఆడిషనల్ కలెక్టర్ కరీంనగర్ ఆదేశాల మేరకు ప్రత్యేక కంటి వైద్య శిభిరాలు రెసిడెన్షియల్ స్కూల్స్ కళాశాలలో నిర్వస్తున్నామని నేత్ర వైద్యాధికారి జక్కుల జగన్ మోహన్ తెలిపారు. అందులో భాగంగా సోషల్ వేల్ఫేర్ డిగ్రీ కళాశాల బొమ్మకల్ కరీంనగర్, మండల పరిధిలోని సైనిక్ స్కూల్ రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ సైనిక పాఠశాలలోని విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ మేరకు528 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.అందులో 24 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. సోషల్ వేల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ చొప్పదండిలో కూడా ఈనెల 9న కంటి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కంటి అద్దాలు అవసరం ఉన్నవారికి ఉచితంగా ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లచ్చయ్య, సైనిక్ స్కూల్‌ప్రిన్సిపాల్ సురేష్, జలేందర్, నేత్రవైద్యాధికారిలు డా. మస్రత్, రమ్య, ఎఎన్ఎమ్ ప్రేమలత, పుష్పలత తదితరలు పాల్గోన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**వేములవాడరూరల్, ప్రభాతవార్త :**



వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి బస్టాండ్ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన ఇద్దగిరి లక్ష్మణ్(32) అనే వ్యక్తికి గాయాలయ్యాయి. రూరల్ ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం నిమ్మపల్లికి చెందిన లక్ష్మణ్ ప్రస్తుతం కోనాయిపల్లిలో ఉంటూ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బుధశారం పని నిమిత్తం మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా నాగాయపల్లి బస్టాండ్‌కు చేరుకునే సరికి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి లక్ష్మణ్ మోటార్ సైకిల్‌ను ఢీకొట్టగా లక్ష్మణ్ కుడికాలు విరిగినట్లు తెలిపారు. గాయపడిన బాధుతున్ని చికిత్స నిమిత్తం 108 సాయంతో ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని, రాత్రి వేళలో వాహనాలు నడిపే సమయంలో లైట్లు మరియు ఇండికేటర్లు తగిన విధంగా ఉపయోగించాలని సూచించారు.

## ఘనంగా కార్తీక మాస దీపదానం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల శివవీధి కిట్టిపార్టీ ప్రతినిధి ఊటూరి అపర్ణ ఆధ్వర్యంలో పొలాస పొలస్తేశ్వర దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా గురువారం కిట్టిపార్టీ మహిళలు ఘనంగా శివునికి షోడశోపచారాలతో అభిషేకాలు,బ్రాహ్మణులకు దీప దానాలు,ఉసిరి చెట్టు క్రింద విష్ణు సహస్రనామ పారాయణం,సహపంక్తి భోజనములు నిర్వహించారు.అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదం గావించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎం.కొండల్‌రావు,ఈఓ వేణుగోపాల్,ధర్మకర్త గుండేటి బేబి రాణి,కళాశ్రీ గుండేటి రాజు,కిట్టిపార్టీ మహి ళలు ఊటూరి అపర్ణ,ఊటూరి లక్ష్మి,ప్రజ్ఞ, శ్రావణి, రజిత,పద్మ, కళావతి,శోభ, సులోచన,వీణ,రంజిత,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**




రహదారి ప్రమాదంలో వ్యక్తి గాయడ్డ ఘట మంథని–పెద్దపల్లి ప్రధాన రహదారిపై కమాన్‌పూర్ వద్ద గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి మండల పెద్ద కల్వలకు చెందిన రేకుంట్ల వంశీ (28) ద్విచక్ర వాహనంపై మంథని వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో సెంటినరీకాలనీ నుంచి కమాన్‌పూర్ వైపు వస్తున్న క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ బస్సు ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన బస్సు ఎదురుగా వచ్చే వాహనాలను గమనించకుండా కమాన్‌పూర్ ఠాణా వైపు మలపడంతో ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితున్ని 108 వాహనంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్ పరారీలో ఉన్నట్లు సమాచారం.

## తపాల బీమా కుటుంబానికి దీమా

**చొప్పదండి ప్రభాతవార్త:**



తపాల బీమా అందిస్తున్న ప్రమాద బీమా కుటుంబానికి దీమాగా ఉంటుందని చొప్పదండి బ్రాంచి పోస్టుమాస్టర్లు దొంత లక్ష్మణ్, ఒరుగంటివిష్ణువర్ధన్, బిజినెస్ కరస్పాండెంట్ కందుల స్కైలాబ్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఎస్.కే. ఫ్యాక్టరీ మేనేజర్ బత్తిని రాజేందర్ గౌడ్ ఫ్యాక్టరీలోని కార్మికులకు తపాల బీమాను అందజేసి వారు మాట్లాడారు. 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వరకు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశం వినియోగించుకోవాలని అన్నారు. ప్రమాదావశాత్తు మరణిస్తే కుటుంబానికి పదిలక్షల బీమా లభిస్తుందని అన్నారు. శాశ్వత అంగవైఖల్యం, పాక్షిక వైకాల్యానికి కూడా బీమా సౌకర్యం ఉందని అన్నారు.

## ఉచిత మదుమేహ నిర్ధారణ పరీక్షలు


**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని గురువారం చొప్పదండి లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో వాకర్స్ మైదానంలో వాకర్స్ పట్టణ ప్రజలకు ఉచిత మదుమేహ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. సుమారు 80 మందికి పరీక్షలు నిర్వహించగా 12 మందిలో మదుమేహం గుర్తించామని వారిని హస్పిటల్‌కి రేఫర్ చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు.క్లబ్ అద్యక్షులు నలుమాచు సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం మానవాళిని పీడుస్తున్న వ్యాదుల్లో మదుమేహం మొదటి స్థానంలో నిలుస్తుందని అన్నారు. దీనిలో భాగంగానే లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో మదుమేహ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తు ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో క్లబ్ అద్యక్షులు నలుమాచు సుధాకర్, సెక్రటరీ గొల్లపల్లి నరేష్, ప్రోగ్రాం చైర్మెన్ లయన్ రాజేష్ పవార్, డిస్ట్రిక్ట్ కోర్ టీం సభ్యులు కొల్లూరి ఆనందం, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ వల్లాల క్రిష్ణహరి, చింతల రవి, పెద్ది లక్ష్మికాంతం, తొడుపునూరి లక్ష్మయ్య, సభ్యులు మహేశుని మల్లేశం, కొల్లూరి ఆంజనేయులు తదితరులు పాల్గోన్నారు.

## బుగ్గారంలో
# మెగా వైద్య శిబిరం

**బుగ్గారం,ప్రభాతవార్త :**




కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి నిర్వహిస్తున్న వైద్య శిబిరాలతో నిరుపేదలకు కార్పోరేట్ వైద్యం చేరువ అవుతుందని మెడికవర్ ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ గుర్రం కిరణ్ అన్నారు.శిబిరాన్ని సర్పంచ్ మూల సుమలతశ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు.వైద్య శిబిరంలో మందులతో పాటు టెస్టుల నిర్వహణతో పేద ప్రజల ఆరోగ్యం పట్ల ఆందోళన చెందకుండా ఉండే వీలు కలుగుతుందన్నారు.ఉత్తర తెలంగాణలోనే ముగ్గురు గుండె వైద్య నిపుణులను కలిగిఉండి ఎల్లవేళలా అన్ని రకాల స్పెషాలిటీ వైద్యసేవలు అందిస్తున్న ఏకైక ఆసుపత్రి మెడికవర్ అన్నారు.100 మందికి ఈసిజి, బీపి, షుగర్, పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు.ఈ శిబిరంలో వైద్యులు డా.సాయిధీర్ ఆసుపత్రి ఎక్జిక్యూటివ్ సాయికుమార్, క్యాంప్ కోఆర్టినేటర్ కిరణ్,ఉపసర్పంచ్ చుక్క శ్రీనివాస్,వార్డు సభ్యులు నగునూరి రామకృష్ణ,నక్క జితేంధర్,పొన్నం శంకర్,దూడ సామిల్, లతా, గ్రామాశాఖ అధ్యక్షుడు పొన్నం సత్తయ్య,దుస మహేష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## రైస్ మిల్ బాయిలర్‌లో పడి ఆపరేటర్ మృతి

**మానకొండూరు,ప్రభాతవార్త :**



మండలంలోని సదాశివపల్లి గ్రామంలోని పరమేశ్వర రైస్ మిల్లు లో జంగిలి శ్రీనివాస్(46)అనే ఆపరేటర్ ప్రమాదవశాత్తూ బాయిలర్ లో పడి మృతి చెందినట్లు గురువారం మానకొండూరు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మానకొండూరు గ్రామానికి చెందిన జంగిలి శ్రీనివాస్ గత 20ఏళ్లుగా వివిధ రైస్ మిల్లులలో ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు. పరమేశ్వర రైస్ మిల్లులో గత 13రోజులుగా ఆపరేటర్ గా పని చేస్తున్నాడు. బుధవారం రాత్రి శ్రీనివాస్ బ్రాయిలర్ లో ప్రమాదవశాత్తు కాలుజారి వేడి నీటిలో పడడంతో మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు రైస్ మిల్ వద్దకు చేరుకొని బాయిలర్ లో నుండి మృతదేహాన్ని బయటికి తీశారు. మృతుడు శ్రీనివాస్ భార్య భాగ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ తెలిపారు.

## క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు చేరుకోవాలి : జేఎన్‌టీయూ ప్రిన్స్‌పాల్

**రామగిరి, నవంబర్03, ప్రభాతవార్త**



ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలని మంథని జేఎన్‌టీయూ ప్రిన్స్‌పాల్ బి.విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే గురువారం రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో గల మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల్లో ఓరియంటేషన్ కార్యక్రమంను నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్స్‌పాల్ ముందుగా జ్యోతి ప్రజ్వల చేసిన ఆయన మాట్లాడారు. ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులందరు క్రమశిక్షణతో విద్యార్థులు విద్యాను అభ్యాసింస్తూ, కళాశాల్లోని క్రీడామైదానంలో వారికి ఆసక్తి ఉన్న క్రీడాల్లో ప్రాక్టిస్ చేస్తూ ప్రతిభను పెంపొందిచుకోవాలన్నారు. అదే విధంగా విద్యార్థు ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవడంకు ప్రతి నిత్యం క్రమశిక్షణతో విద్యాను అభ్యాసించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్స్‌పాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు దుర్గారావు, రవి కుమార్, విద్యార్థులున్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన
# నిందితులను శిక్షించాలి

### తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు నక్క చంద్రమౌళి

**బుగ్గారం,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు నక్క చంద్రమౌళి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల ధరూర్ మండలం రేవులపల్లి గ్రామంలో డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడం చాలా హేయమైన చర్య అని దీనిని ఖండిస్తు న్నామన్నారు. ఇందుకు కారణమైన నిందుతులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన దుర్మార్గులను వెంటనే శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# సంజయ్ అరెస్టుకు నిరసనగా సీయం దిష్టిబొమ్మ దగ్ధం

కోరుట్ల, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ అక్రమ అరెస్టుకు నిరసనగా పట్టణ, మండల బీజేపీ శాఖల ఆధ్వర్యంలో స్థానిక కార్గిల్ చౌరస్తా వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించి, ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్, మండలాధ్యక్షుడు పంచరి విజయ్‌లు మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి మంత్రులు, స్థానికేతర ఎమ్మెల్యేలు, టీఆర్ఎస్ నాయకులు మునుగోడులో ఉండి ప్రజలను భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురి చేస్తున్న పోలీసులు అరెస్ట్ చేయకుండా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి



సంజయ్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్య క్రమంలో కౌన్సిలర్లు మాడవేని నరేష్, పెండెం గణేష్, యూసుఫ్‌నగర్ సర్పంచ్ తుక్కారాంగౌడ్, నాయకులు పీసరి నర్సయ్య, రాచమడుగు శ్రీనివాస్ రావు, చిరుమల్ల ధనుం జయ్, పోతుగంటి వేణు, దాసరి రాజశేఖర్, రాజ మురళి, వెంకటేష్, నరేందర్, రమేష్, అశోక్, రంజిత్, అక్మాల్, దుర్గాప్రసాద్, చాంద్ పాషా, రాజేందర్, సాయి చందు, గోపాల్, సురేష్, తుక్కారెడ్డి, రాజు, సాగర్, రాజశేఖర్, నరేష్, శ్రీనివాస్, సంతోష్, అకాష్, ముఖేష్, వెంకటసాయి, విగ్నేష్, సాయి, నవీన్, రమణ, లవన్ కుమార్, నరేష్, సురేష్, రాకేష్, వెంకటేష్‌లతో పాటూ బీజేపీ, బీజేవైయం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు
## అవగాహన సదస్సు

మంథని - ప్రభాతవార్త



మంథని విద్యుత్‌శాఖ డిఇఇ పరిధిలోని మండలాల విద్యుత్ వినియోగదారులకు గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన డిఇఇ గంగారాం మాట్లాడుతూ విద్యుత్ వినియోగ దారులు విద్యుత్‌కు సంబంధించిన పనులు చేసే సమయంతో సేఫ్టీ మేజర్సును ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా సిసిఆర్ఎఫ్, ఈఆర్‌సిలపైన అవగాహన కల్పించారు. స్థానిక ఈఆర్‌సి డివిజన్ కార్యా లయంలో నిర్వహించిన ఈ సదస్సులో ఎడిఇలు హేమచంద్ర, శ్రీనివాస్, రాజ్‌కుమార్, ఏఏఓ రఘుపతిరెడ్డి, మంథని ఏఇ మల్లయ్యతో పాటు డివిజన్ పరిధిలోని ఎఇలు, విద్యుత్ సిబ్బందితో పాటు వినయోగదారులు పాల్గొన్నారు.

**నూతన డిఇఇగా గంగారాం**

మంథని విద్యుత్ శాఖ డిఇఇగా గంగారం గురువారం భాద్యతలు స్వీకరించారు. మెట్‌పల్లి నుండి బదిలీపైన వచ్చిన గంగారం భాద్యతలు స్వీకరించగా డిఇఇకి డివిజన్‌లోని ఎడిఇలుచ ఏఇలు, ఇతర సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని అయిలాపూర్ గ్రామ ఎస్సీ కాలనిలో గ్రామ పంచాయతీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను సర్పంచ్ పిడుగు రాధసంధయ్యులు గురువారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు మరంపెల్లి లక్ష్మి, గంగమ్మ, సమలత, విజయ్, నారాయణ, రామకృష్ణ, దేవయ్య, రాకేష్, కాలని వాసులు పాల్గొన్నార.

## ముఖ్యమంత్రి సహాయనిధి
## చెక్కు అందజేత

కథలాపూర్, ప్రభాతవార్త



వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి కృషితో మంజూరైన సీయం సహాయ నిధి చెక్కును గురువారం అందజేశారు. మండలంలోని భూషణ్‌రావుపేట్ కొండ రంజాన్‌కు మంజూరైన రూ. 20వేల ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మంజూరీ కాగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, వినోద్, రమేష్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూర్‌లో గ్రామ సభ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని కల్లూర్ గ్రామంలో గ్రామ సభ సర్పంచ్ వనతడుపుల అంజయ్య సమాక్షంలో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధి హామీ పథకంలో పలు నూతన పనులను నిర్వహించుమని ఎంపీడీఓ నీరజ తెలిపినట్లు సర్పంచ్ అంజయ్య అన్నారు. ఈసంధర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకోవాలని వర్షపు నీటిని భూమిలో ఇంకే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీ.ఎ ధారసింగ్, కార్యదర్శి ప్రశాంత్, ఉపసర్పంచ్ సంకే రాకేష్, ఎంపీటీసీ చెట్నేని లతరమేష్, వార్డు సభ్యులు రమేష్, శ్రీజ, రాధ, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎస్ఐ
## లక్ష్మణ్‌కు ఘన సన్మానం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌కు జూలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ గా విధులు నిర్వహించి బదిలీపై రెండు సంవత్సరాల క్రితం వచ్చి విధులు నిర్వహించి గోదావరిఖనికి బదిలీపై వెళ్తున్న యంగ్ అండ్ డైనమిక్ ఎస్ఐ శీలం లక్ష్మణ్‌కు గురువారం ఎంపిడివో జి. సత్తయ్యతో పాటు టిఆర్ఎస్ నాయకులు అలాగే సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కోడం స్వామి ఘనంగా శాలువాతో సన్మానం చేసి ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కారం చేశారని, యువతకు



చెడు వ్యాసనాలకు అలవాటు పడకుండా యువతకు క్రీడ పోటీలు నిర్వహించారని యువతకు ఉపయోగపడే ఎన్నో చర్యలు తీసుకొని ఓదెల మండల యువతకు ఆదర్శంగా నిలిచారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సత్తయ్య, సిపిఐ మండల కార్యదర్శి కోడం స్వామి, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, నాయకులు చర్లపల్లి సురేష్ గౌడ్, నోముల ఇంద్రారెడ్డి, మ్యాడగోని రమేష్, ఐలయ్య పాల్గొన్నారు.

**కోరుట్ల వార్త**

## కార్పోరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా రిలే నిరాహారదీక్ష

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కార్పోరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా స్వర్ణకార, వ్యాపార, కార్మిక యువజన సంఘాల ఆధ్వర్యంలో 4వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ రిలే దీక్షకు కథలాపూర్, మేడిపల్లి, సారంగపూర్, కామారెడ్డి, పెద్దపల్లి, గోదావరిఖని స్వర్ణకార సంఘాల విశ్వబ్రాహ్మణులు వచ్చి సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ వెంటనే ప్రభుత్వ చర్యలు తీసుకొని స్వర్ణకారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘ అధ్యక్షుడు ఇందూరి ప్రసాద్, నాయకులు బెజ్జారపు చందు, బెజ్జారపు శ్రీనివాస్, తొగిటి రమేష్, కరుణాకర్, రాజు, లక్ష్మణ్, మారుతిలతో పాటూ స్వర్ణకార సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని పలు కిరాణ దుకాణాలు, టిఫిన్ సెంటర్‌లు, ఇతర షాపులను మున్సిపల్ అధికారులు తనిఖీ చేసి వారి వద్దనున్న ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకొని జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్ మాట్లాడుతూ నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు తప్పవని, బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొదటి కాన్పు సాధారణ
## ప్రసవానికే ప్రాధాన్యత
### జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్‌రెడ్డి

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని, అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గర్భినీ మహిళలకు సేవలు ఏ విధంగా అందుతన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బంది కలిగినా తమను సంప్రదించాలన్నారు. గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీసి, కేసీఆర్ కిట్ అందజేశారు. తల్లిద ండ్రల, పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పీహెచ్‌సీల ఆశావర్కర్లు, ఎఎన్ఎం, సూపర్‌వైజర్‌ల పనితీరు గురించి తెలుసుకున్నారు. 102సేవలు వాటి రూట్ మ్యాప్ గురించి తెలుసుకుని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు సునీతరాణి, శ్రీలక్ష్మి, సూపర్‌వైజర్ ధనుంజయ్, సిబ్బంది రియాజ్, ఇమ్రాన్, క్రిస్టినా, మల్లేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని వినతి

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలోని శంకులపల్లిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని కోరుతూ 15వ వార్డు కౌన్సిలర్ తోట మల్లిఖార్జున్ ఆధ్వర్యంలో రైతులు జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారులకు గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగైదు సీజన్ల నుండి జగిత్యాల సొసైటీ ఆధ్వ ర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్లను జరుపు తున్నారని తెలిపారు. అయితే ఇప్పటికే వరి కోతలు ప్రారంభమై నప్పటికీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించ కపోవడం వల్ల వరిధాన్యం విక్రయించడంలో ఈ ప్రాంత రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభి ంచాలని విన్నవించడం జరిగింద న్నారు. ఈ మేరకు జగిత్యాల సొసైటీ ఛైర్మన్ మహిపాల్‌రెడ్డి గారిని కలిసి విన్నవించగా సాను కూలంగా స్పందించి కొనుగోళ్ల కేంద్రాన్ని ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభి ంచేందుకు సహక రించి నందుకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జగిత్యాల సొసైటీ ఛైర్మన్ మహి పాల్ రెడ్డిలకు రైతులు ప్రత్యేకంగా కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకుల పల్లి గ్రామ రైతులు, యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



బిజెపి పార్టీ అధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మను పెగడపల్లిలో గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి మాట్లాడుతూ మునుగోడు ఎలక్షన్‌లో టిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు గుండాలుగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారన్నారు. టిఆర్ఎస్ నాయకులకు పోలీసులు సహకరిస్తున్నారన్నారు. మునుగోడులో బిజెపి విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తూరి బాబు, గంగాధర్, రవీంధర్ రెడ్డి, రాజేశం, సాయిక్రిష్ణ, గట్టయ్య, కిషోర్, మల్లేష్, అంజి, లతీష్, అంజయ్య తదితరులు ఉన్నారు.

## జెఎన్‌టియులో విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం

*కొడిమ్యాల ప్రభాత వార్త:*





జెఎన్‌టియుహెచ్ యూనివర్సిటి ఇంజనీరింగ్ కళాశాల నాచుపల్లిలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమము జెఎన్‌టియుహెచ్ యూనివర్సిటి ఇంజనీరింగ్ కళాశాల నాచుపల్లిలో తేది: 03-11-2022 గురువారం రోజున ఓరియంటేషన్ కార్యక్రమము మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొ॥ డి. రమేష్ గారు మాట్లాడుతూ ముందుగా విభాగాధిపతులను పిల్లలకు మరియు వారి తల్లిదండ్రులకు పరిచయం చేశారు. మరియు కళాశాలలో ఉన్నటువంటి పనులు, సౌకర్యాల గురించి మరియు సాంకేతిక విద్య గురించి వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా॥ టి. వేణుగోపాల్ గారు మాట్లాడుతూ పరీక్షలు, పరీక్షల నిర్వహణ నిబంధనలు గురించి వివరించారు. హాస్టల్ మేనేజర్ డా॥ బి. సత్యనారాయణ గారు మాట్లాడుతూ హాస్టల్ నియమ నిబంధనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డా॥ కె. విద్య, ఫస్ట్ ఇయర్ సిఆర్‌సి, ఛైర్మన్ డా॥ కె. శ్రీనివాస్, హెచ్ఒడి ఇఇఇ, డా॥ కె. వసంతకుమార్, హెచ్ఒడి, ఎమ్ఇ, డా॥ ధీరజ్‌సునెహ్రా, హెచ్ఒడి, ఇసిఇ, డా॥ పి సమ్మెలాల్, హెచ్ఒడి, సియస్ఇ, డా॥ యస్. సురేష్‌కుమార్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్, హెచ్ఒడి ఐటి, డా॥ వై. రాజశేఖర్‌రెడ్డి, సిబ్బంది, విద్యార్థుల పేరెంట్స్ పాల్గొన్నారు.

## బిజెపి నాయకున్ని పరామర్శించిన గడ్డం నాగరాజు

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు పడాల సారయ్యకు ఇటీవల కంటికి శస్త్ర చికిత్స జరుగగా విషయం తెలుసుకున్న బిజెపి మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జీ గడ్డం నాగరాజు సారయ్యను వారి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్ కుమార్, కార్యదర్శి పడాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కనకయ్య, రాపర్తి శ్రీనివాస్, గౌడ సంఘం నాయకులు ఉన్నారు.

## పంట సాగుపై రైతులకు అవగాహన

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*



జగిత్యాల రూరల్ మండలంలోని హస్నాబాద్ గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారిణి వినీల పంటల సాగుపై రైతులకు గురువారం అవగాహన కల్పించారు. అనంతరం పంటలను పరిశీలించి పలు సూచలను చేశారు. రైతులకు జగిత్యాల పరిశోధన స్థానం నుండి పరిశోధనలో ఉన్న సన్న గింజ వరిని గ్రామంలోని మాజీ సర్పంచ్ దూడ గంగాధర్ పొలంలో వానకాలం పరిశీలన పంటగా సాగు చూపించారు. వరి రకం సన్న గింజ రకంకు చెందిన జైశ్రీరాం, ఆరెన్నార్ 15048 లను పోలి ఉంటుందని, మధ్య కాలిక పంట, బియ్యం నాణ్యత కల్గి ఉండి నూక శాతం తక్కువ ఉంటుందని అవగాహన కల్పించారు. రైతు గంగాధర్ మాట్లాడుతూ తాను సాగు చేసిన ఈ వరిపంటకు పురుగు తెగులు ఉధృతి తక్కువగా ఉండటం వల్ల ఎలాంటి పురుగు మందులు వాడలేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మునుగోటి లక్ష్మణ్ రావు, ఎంపిటిసి దమ్మ మల్లారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు, రైతులు చింతనూరి దామోదర్‌రావు, భీమరావు, దమ్మ మల్లారెడ్డి, టక్కూరి నాగరాజు, కరోబార్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## వాగేశ్వరిలో ఓరియంటేషన్ ప్రోగ్రాం

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*



స్థానిక రామకృష్ణ కాలనీలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు కలిమెంటేషన్ ప్రోగ్రాం గురువారం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాలల జనరల్ సెక్రటరీ డా. జి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సమయంలో ఉద్యోగాలు రావాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్, పర్సనాలటీ డెవలప్‌మెంట్ చాలా ముఖ్యమని అన్నారు. ప్రతి విద్యార్థి వీటిని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ జి. శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోత్కపల్లి నూతన ఎస్ఐ గా మహేందర్ బాధ్యతలు స్వీకరణ

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలం బసంత నగర్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించి అక్కడ నుండి పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయి గురువారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ మహేందర్ యాదవ్ ఈ సందర్భంగా ఎస్ఐ శీలం లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది ఎస్ఐ మహేందర్ కు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ మహేందర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... చట్టాన్ని ఎవరు అతిక్రమించిన తప్పులు చేస్తే ఎంతటి వారినైనా ఆపేక్షించేది లేదని చట్టానికి ఎవరు చుట్టాలు కారని, ప్రజలు ఏ సమస్య వచ్చినా నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి సమస్యను పరిష్క రించుకోవాలని ఎలాంటి పైరవీలకు తావు లేకుండా అన్నారు. పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఎలాంటి నేరాలు జరగకుండా ప్రతిష్టమైన ఏర్పాటు చేస్తామని ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్క రించే విధంగా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

## రుణాల మంజూరు త్వరగా పూర్తి కావాలి

### మున్సిపల్ కమిషనర్ జి.గంగాధర్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం జిల్లా స్థాయి మెప్మా సిబ్బందితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ డైరెక్టర్, మున్సిపల్ కమిషనర్ జి. గంగాధర్. ఇట్టి సమావేశంలో స్ట్రీట్ వెండర్స్‌లకు మొదటి ఫేస్ పూర్తిచేస్తూ, రెండవ ఫేస్ కూడా ఋణముల మంజూరి, పంపిణీ ప్రక్రియను 07 రోజుల్లో పూర్తి చేయుటకు, బ్యాంకు లింకేజ్‌లను డిసెంబర్ 2022 వరకు 100% పూర్తి చేయుటకు, స్త్రీనిధి ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి, స్వయం ఉపాధి నిమిత్తం వారికి లోన్లు మంజూరి చేయించి అదేవిధంగా తీసుకున్న లోన్లు ప్రతి నెల కట్టేవిధంగా చర్యలు తీసుకొనుటకు జిల్లా స్థాయి మెప్మా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఇట్టి సమావేశంలో మెప్మా ఎఓ శ్రీనివాస్‌గౌడ్, డిఎంసి సునీత, టిఎంసి జలేంధర్, శ్రీరాం, శుశ్మిత, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, డిఈఓలు పాల్గొన్నారు.

## రామకృష్ణ కాలనీలో మహాత్మ జ్యోతిరావు పూలే స్కూల్‌లో మెడికల్ క్యాంపు

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*



తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో గల జ్యోతిరావు పూలే స్కూల్‌లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కరీంనగర్ డిఎంహెచ్‌వో ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. మూడు రోజుల నుంచి జరిగిన మెడికల్ క్యాంపు 450 మంది విద్యార్థులకు వైద్య పరీక్ష నిర్వహించారు. వైద్యులు అందరికి ఆరోగ్యం పట్ల సూచనలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్, ఉపాధ్యాయులు వసంత, హెల్త్ సూపర్‌వైజర్ సుమ, పిఈటి అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

### -సర్పంచ్ సుదర్శన్, సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సతీష్

మానకొండూర్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరిధాన్యాం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఊటూరు గ్రామ సర్పంచ్ ఎలగందుల సుదర్శన్, ఊటూరు ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీపూర్, ఊటూరు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సుదర్శన్, సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సతీష్ పాల్గొని మాట్లాడుతూ రైతులు దళారులకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం క్వింటల్ కు ఏ గ్రేడ్ రూ.2060,బి గ్రేడ్ రూ.2040 మద్దతు ధర అందజేస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పలు సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోపు మమతశ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు పడాల చక్రవర్తి, దోమటి మల్లేష్, ఎర్ర మల్లయ్య, కొత్త రాంరెడ్డి, జెరుపోతుల సతీష్, పల్లె సత్యనారాయణరెడ్డి, కంకణాల నరసింహారెడ్డి, నల్లగాసి కొమరమ్మ, మందల సంపత్‌రెడ్డి, రాపాక భాగ్యమ్మ, జాంత లక్ష్మి, సీఈఓ మిట్టపల్లి రవీందర్, అసిస్టెంట్ సీఈవో ఎడ్ల స్వామి, టీఆర్ఎస్ నాయకులు రాజేందర్, రైతులు, పాల్గొన్నారు.

## రంగ పేటలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

మానకొండూరు,ప్రభాతవార్త :



మానకొండూరు మండలంలోని రంగపేట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఆర్డీఏ డీపీఎం ప్రవీణ్,గ్రామ సర్పంచ్ పావని శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి రైతులు మద్దతు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సంతోష్, నిరంజన్, సీసీ శ్రీనివాస్, ఉపసర్పంచ్ మల్లారెడ్డి, రైతులు మహిళలు పాల్గొన్నారు.

## కనకసోమేశ్వర ఆటో డ్రైవర్ ఆసోసియేషన్ అధ్యక్షుడిగా నర్సయ్య

మల్లాపూర్ - ప్రభాతవార్త :



శ్రీ కనకసోమేశ్వర ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ మల్లాపూర్ అధ్యక్షుడిగా శివరాత్రి నర్సయ్య ఏకగ్రీవంగా గురువారం ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షుడిగా అలకుంట రాజ్‌కుమార్, క్యాషియర్‌గా మచ్చకుర్తి శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం

### -నిరసనగా బిజెపి ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం
### -ధర్నాలు-రాస్తారోకోలు

మెట్‌పల్లి అర్బన్ / ఇబ్రహీంపట్నం / మల్లాపూర్ - ప్రభాతవార్త :



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అక్రమ ఆరెస్ట్‌ను నిరసిస్తూ పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద బిజెపి శ్రేణులు సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ మాట్లాడుతూ మునుగోడు ఎలక్షన్ సందర్భంగా ఎలక్షన్ కోడు అమలులో ఉన్నప్పటికి మునుగోడుకు సంబంధించి నటువంటి నాయకులు కాకుండా బయట నుండి వచ్చిన నాయకులు ఈనెల 1వ తేదిన సాయంత్రం వరకు మునుగోడు నియోజకవర్గాన్ని వదిలి వెళ్ళాల్సిందిగా ఎలక్షన్ కోడ్ అమలులో ఉందని సూచించనప్పటికి కూడ టిఆర్ఎస్ నాయకులు ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించి తమ యొక్క ఎమ్మెల్యేలను, ఎంపిలను మోహరించి అక్రమంగా డబ్బులు పంచూతూ ఎలక్షన్ కోడ్ ఉన్న ప్రచారం చేస్తూ ఓటర్లని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తూన్నారాన్న విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మల్కాజిగిరి నుండి మునుగోడు బయల్దేరిన సందర్భంలో మల్కాజిగిరిలో సంజయ్‌ని ఆరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైఎం నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్, మిట్టపల్లి సాయి, సుఖేంధర్‌గౌడ్, మిట్టపల్లి సాయి, సదాశివ్, దొనికెల నవీన్, శ్రీరాం శివ, ఆర్మూర్ రంజిత్, కుడుకుల రఘు, తోకల సత్య నారాయణ, బత్తిని శంకర్‌గౌడ్, రఘు, నాగేష్, మోర్తాడ్ దేవరాజం, యమ వినోద్, దికొండ మనోజ్, కోయల్కర్ రాజ్‌కుమార్, బొడ్ల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంలో...**

ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి మంత్రులు, స్థానికేతరులు ఆధికార పార్టీ టిఆర్ఎస్ నాయకులు మునుగోడులోనే ఉండి ప్రజలను భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురి చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మల్కాజిగిరి నుండి మునుగోడు బయల్దేరిన సందర్భంలో మల్కాజిగిరిలో సంజయ్‌ని ఆరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బిజెపి మండ లాధ్యక్షుడు బట్టు జకరయ్య ఆధ్వర్యంలో గురు వారం సిఎం కెసిఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు వై.బాలు, సుంచు రణధీర్, పునమ్ మహేంధర్, తీగల శ్రీధర్‌రెడ్డి, బత్తుల శ్రీనివాస్, బైన మహేష్, ముద్దం నరేష్, వెంకటస్వామి, నవీన్, నితిష్, భాస్కర్, రంజిత్, పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి మంత్రులు, స్థానికేతరులు , ఆధికార పార్టీ టిఆర్ఎస్ నాయకులు మునుగోడులోనే ఉండి ప్రజలను భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురి చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మల్కాజిగిరి నుండి మునుగోడు బయల్దేరిన సందర్భంలో మల్కాజిగిరిలో సంజయ్‌ని ఆరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమంలో బిజెపి , బిజెవైఎం నాయకులు బద్దం గంగాధర్, లక్ష్మి, రాజు, కావ్య, గున్నాల శ్రీనివాస్, పందిరి నాగరాజు, గడ్డం నవీన్‌రెడ్డి, సుదగోని శ్రీనివాస్, గుయ్య మల్లేస్‌యాదవ్, బండారి వెంకటేష్, గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, యమగౌడ్, కైరా నాగేష్, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అనుచిత వాఖ్యలు చేస్తే తగిన బద్ధి చెబుతుతాం

### -మండల టిఆర్ఎస్‌పార్టి అధ్యక్షులు మేచినేని నవీన్‌రావు

ప్రభాతవార్త,గంగాధర



అభివృద్ధి చూసి ఓర్వలేని బిజేపి నాయకులు చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్‌పై అనుచిత వాఖ్యలు చేస్తున్న తగిన బుద్ది చెబుతామని మండల టిఆర్ఎస్ పార్టి అధ్యక్షులు మేచినేని నవీన్‌రావు,నాయకులు అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడారు. అభివృద్దిని చూడలేని కళ్ళున్న కబోదులుగా బిజేపి నాయకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. నారాయణపూర్,ఎల్లమ్మ చెరువులు భారీ వర్షాలకు ప్రమాదకరంగా మారి తెగిపోవడంతో ఇబ్బంది కలిగిన మరమత్తులు పనులు తాత్కాలికంగా జరుపుతున్నామని అన్నారు. పూర్తి స్థాయి మరత్తు చేసి కట్టను పటిష్టంగా చేస్తున్మాని అన్నారు.అవగాహన లేని వ్యక్తులు ఎమ్మెల్యే రాజీనామా చేయాలని ఫ్లెక్సిలు కట్టడం పై మండిపడ్డారు. ఎంపిగా ఉన్నబండి సంజయ్ ఎలాంటి అబివృద్ధి చేశాడో నిరూపించాలని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామాల సర్పంచ్‌లు ఎండి నజీర్,పొట్టాల కనుకయ్య,వేముల దామోదర్,దోర్నాల హన్మంతురెడ్డి,జోగు లక్ష్మిరాజం,నాయకులు ఆకుల మధూసూధన్,పంజాల ఆంజనేయులు,అట్ల శేఖర్‌రెడ్డి,వడ్లూరి ఆదిమల్లు,మామిడాల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు వైద్య పరీక్షలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని స్థానిక ఎస్టి బాలికల మిని గురుకుల పాఠశాలలో మండల వైద్యాధికారి రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. ఇట్టి శిబిరంలో పాఠశాలలోని సుమారు 150 మంది విద్యార్థులకు రక్తహీనత పరీక్షలను నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వినోద, సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఇందిరా, ల్యాబ్ టెక్నిషియన్ ఉమాదేవి, ఎఎన్ఎంలు అంజమ్మ, వైద్య సిబ్బందిలు పాల్గొన్నారు.

## వాహనాలకు ఇన్సూరెన్స్, ఫిట్నెస్ చేయించుకోవాలి

### -రవాణాశాఖ అధికారి రంజిత్


మెట్‌పల్లి - ప్రభాతవార్త :

వాహనదారులు తమ వాహనాల పేపర్లు, ఇన్సూరెన్స్, ఫిట్నెస్‌లను చేయించుకోవాలని పరిమితికి మించి ప్రయాణీకులను వాహనాల్లో ఎక్కించుకోవద్దని రవాణాశాఖ అధికారి రంజిత్ తెలిపారు. గురువారం పట్టణంలోని బస్ స్టాండ్ పరిధిలో ఉన్న ఆటోలు, టాటా మ్యాజిక్‌ల ఆటో డ్రైవర్లతో రవాణా శాఖ, పోలీస్ శాఖ, ఆర్టీసి శాఖల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవాణాశాఖ అధికారి రంజిత్ మాట్లాడుతూ బస్టాండ్‌కు కొంచెం దూరంలో వాహనాలను నిలపాలని బస్‌స్టాండ్ లోపలికి ప్రయాణీకులకు తీసుకరావడం, తీసుకుపోవడం చేయవద్దని, వారానికి రెండు సార్లు ప్రత్యేక తనిఖీని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీనికి అన్ని రకాల పేపర్లు చేయించుకుంటామని, లోపలికి వాహనాలను తీసుకరామని, బస్‌స్టాండ్‌కు దూరంగా ఉంటామని వాహనదారులు తెలిపారు. అలాగే పోలీస్ ఆధికారులు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ సురక్షితంగా నడుపుకోవాలనా ఓనరు. దీని వల్ల ప్రయాణీకుల సంఖ్య పెరుగుతుందని డిపో మేనేజర్ లక్ష్మి ప్రసన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఎస్సై, డిపో మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

## పార్క్, స్టేడియంల వద్ద సూచిక బోర్డు ఏర్పాటు చేయాలి

### -దళిత విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా కరీంనగర్ జిల్లా కన్వీనర్ బిట్లుగు కార్తీక్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ పార్క్, స్టేడియంల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని దళిత విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా కరీంనగర్ జిల్లా కన్వీనర్ బిట్లుగు కార్తీక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ కేంద్రానికి చుట్టూ పక్కల గ్రామాల నుండి కాకుండా ఆయా జిల్లాల నుండి నిత్యం ఏదో ఒక పని నిమిత్తం వస్తారాని డివిజన్ కేంద్రంలో ఉన్న స్టేడియం, పార్క్‌లకు సూచిక బోర్డులు లేకపోవడంతో అవి ఎక్కడ ఉన్నాయో తెలియక అయోమయానికి గురవుతున్నారాని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరుతో ఉన్న స్టేడియం, పార్క్‌లకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయకుండా అవమానిస్తున్నారాని అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# తెరాస పాలనకు చరమగీతం పాడాలి

## - వైయస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల



ధర్మపురి, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలిచ్చి అధికారం చేపట్టారని, ముఖ్యమంత్రి అయ్యాక ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను మోసం చేశారని తెరాస పాలనకు చరమగీతం పాడాలని వైయస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. తాను చేపడుతున్న పాదయాత్రలో భాగంగా ధర్మపురి కేంద్రానికి గురువారం చేరుకుని సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ తెరాస పాలనలో బంగారు తెలంగాణ సాధించుకుందామని చెప్పిన కేసీఆర్ ఎనిమిదేళ్లలో తాను సాధించిన అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. వైయస్ఆం పార్టీ హయాంలోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని, వైయస్ఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అమలు చేయకుండా తెలంగాణ ప్రజలు మరింత ఇబ్బం దులకు గురయ్యేలా పాలన కొనసాగుతుందని విమర్శించారు. ధర్మపురి దేవస్థానం అభివృద్ధి కోసం 500 కోట్లు నిధులు కేటాయిస్తామని ఎన్నికల ముందు బహిరంగ సభలో ప్రకటించిన కేసీఆర్ నిధులు కేటాయించకపోవడం తన పాలన ఏంటో తెలుస్తుందని విమర్శించారు. కేజీ టు పిజి ఉచిత విద్య, ఉచిత కరెంటు, ఇంటికొక ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానన్న కేసీఆర్ ఎక్కడ ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తా నని ప్రకటించిన కేసీఆర్ పార్టీ అధికారం లోకి రాగానే తానే ముఖ్య మంత్రి సీట్లో కూర్చున్నాడని విమ ర్శించారు. తెలంగాణలో తిరిగి వైయస్ఆర్ కన్న కలలను సాకారం చేసేందుకు తిరిగి వైయస్ఆర్ పాలన తీసుకు వస్తామని పేర్కొన్నారు. అనంతరం ధర్మపురి నుండి రామయ్యపల్లె, తిమ్మాపూర్ మీదుగా పాదయాత్ర చేసుకుంటూ రాయపట్నం వెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వైయస్ఆర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మందకృష్ణ మాదిగ

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండలంలోని సీతంపేట గ్రామ మాజి సర్పంచ్ ఇంజం పీరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిగా వారి కుటుంబాన్ని ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గురువారం పరామ ర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల దిష్టి బొమ్మ దగ్ధం చేసిన టీఆర్ఎస్ నాయకులు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా పల్లా రాజేశ్వరరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై బీజేపి నాయకుల దాడికి నిరసనగా ఇల్లందకుంట మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ఈటెల రాజేందర్ దిష్టి బొమ్మను మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు దగ్ధం చేసారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుకై దరఖాస్తుల ఆహ్వానం

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఆయిల్‌ఫామ్ సాగు చేపట్టదలచిన రైతులు వారి వారి క్లస్టర్ పరిధిలోని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)కి డాక్యుమెంట్ జిరాక్స్ కాపీలను (ఆధార్‌కార్డ్, బ్యాంక్ పాస్ బుక్, పట్టాదారు పాస్ బుక్, 1బి, 2 ఫోటోలు) అందజేయవలసినదిగా మండల వ్యవసాయ అధికారి గుర్రం రజిత కోరుచున్నారు. ఈ సందర్భంగా గురువారం మండలంలోని పాతర్లపల్లి గ్రామంలో గల రైతులతో సమావేశమై వారికి ఆయిల్‌ఫామ్ సాగుపై పూర్తి అవగాహన కల్పించారు. ఆయిల్‌ఫామ్ సాగుకై ఉద్యాన శాఖ అందించు రాయితీలను రైతులకు వివరించారు. డ్రిప్ సేద్యం ద్వారా నీరు అందించుటకు 80% నుండి 100% వరకు (ఓసి 80%, బిసి 90%, ఎస్‌సి 100%) రాయితీలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఎవరైతే డాక్యుమెంట్ జిరాక్స్ కాపీలను డిసెంబర్ నెలాఖరు వరకు సమర్పిస్తారో వారికి సంక్రాంతి తర్వాత మొక్కలను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మౌనిక, రాకేష్, రైతులు పాల్గొన్నారు.

## బిజెపి నేతల ధర్నా

### - సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

వీణవంక, ప్రభాత వార్త:



మునుగోడు మండలంలోని చౌటుప్పల్‌లో బుధవారం రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ అరెస్ట్‌ని నిరసిస్తూ గురువారం వీణవంక మండల కేంద్రంలో బిజెపి నేతలు సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు.

**- ఈటల కటౌట్‌కు బిజెపి నేతల పాలాభిషేకం**

వీణవంక మండల కేంద్రంలో గురువారం టిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ప్రాంతంలో సీనియర్ బిజెపి నేత మోటం వెంకటేష్ ఆధ్వర్యంలో ఈటల కటౌట్‌కు బిజెపి నేతలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టెలికాం బోర్డ్ డైరెక్టర్ నర్సింహ రాజు, జిల్లా నేతలు పెద్ది మల్లారెడ్డి, మడుగూరి సమ్మిరెడ్డి, నరేష్, మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, సర్పంచ్ ఎనగంటి విజయ శ్రీనివాస్, ఎంపిటిసి మోరే స్వామితో పాటు మండల నేత చేపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నేతల ధర్నా

### - ఈటల దిష్టి బొమ్మ దగ్ధం

వీణవంక, ప్రభాత వార్త:

మునుగోడు మండలంలోని పలిమెలలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ టిఆర్ఎస్ నేతలపై దాడి చేయించడాన్ని నిరసిస్తూ గురువారం వీణవంక మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ధర్నాకు దిగి ఈటల రాజేందర్ బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ... ఈటల ఇక నీ ఆటలు సాగవు అని, మునుగోడులో టిఆర్ఎస్‌దే విజయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధవ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, సర్పంచులు నీల కుమార్, గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి, సుజాత కిషన్ రెడ్డి, వరలక్ష్మి స్వామి, జ్యోతి రమేష్, ముత్తయ్యతో పాటు ఎంపిటిసిలు రామ్ చందర్, సంజీవ రెడ్డి, లక్ష్మీ భూమయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## వంకర టింకరగా మురుగు కాలువ

### - అటకెక్కిన పర్యవేక్షణ

సిరిసిల్ల, ప్రభాతవార్త :



సిరిసిల్ల పురపాలక సంఘం పరిధిలో వెంకంపేట్, సర్దార్‌నగర్ వార్డులలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. వెంకంపేట ప్రభుత్వ బడి ముందు పెద్ద కాలువ నుండి పాత బస్టాండ్ నేతన్న విగ్రహం వరకు సుమారు 1.5 కిలో మీటర్ల మురుగు నీటి కాలువ నిర్మిస్తున్నారు. పనులు సక్రమంగా చేపట్టేలా పర్యవేక్షణ చేయాల్సిన ఇంజనీరింగ్ అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. పురపాలక సంఘం చైర్మన్ జిందం కళ పనులను శంకుస్థాపన చేస్తున్న సమయంలోనే నాణ్యత పరిశీలన తప్పనిసరి చేయాలని ఆయా అధికారులు ఆదేశిస్తున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో అమలు సక్రమంగా జరగడం లేదు. పట్టణంలో లక్షలు ఖర్చు చేసి పనులు చేస్తుండగా కొందరు గుత్తేదారులు అనుసరిస్తున్న తీరు చేసే పనుల్లో నాణ్యత లేక ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మురుగు కాల్వ, సిసి రోడ్డు, ఎలక్ట్రికల్ లైట్స్ నిర్వహణ కోసం 2 కోట్ల 20 లక్షల రూపాయల టెండర్ ఆన్లైన్ ద్వారా నిర్వహించారు. అర్జున్ కన్‌స్ట్రక్షన్ అనే సంస్థ అభివృద్ధి పనులను దక్కించుకుంది. కానీ కొందరు అధికార పార్టీ లోకల్ ప్రజాప్రతినిధులు అతని వద్ద నుండి పనులు చేస్తున్నట్లు తెలిసింది. నిర్మాణ సమయంలో ఒకేలా ఉండటం లేదు. రోడ్డు వైపున ఉన్న ఇంటి నిర్మాణం ఎలా ఉంటే అలా కాల్వను వంపులుగా చేస్తున్నారు. ఇంటి యజమానులను మోరీ కోసం సెట్ బ్యాక్ మళ్లీ వరదలు వస్తే ఇదే ప్రాంతం నుండి వస్తాయి. అందుకే మంచి నాణ్యత ప్రమాణంతో నిర్మిస్తే వరదలు వచ్చినా కూలిపోకుండా ఉంటుంది. సిరిసిల్ల మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సైట్ ఇంజనీర్లు, వర్క్ ఇన్స్‌పెక్టర్లు పర్యవేక్షణ చేసి ప్రజాధనం వృధా కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## రామన్నపేటలో రైతుల సమావేశం

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో నాబార్డు ఆర్థిక సహకారంతో సేవ్స్ సంస్థ సౌజన్యంతో గురువారం రైతు సదస్సు ఏర్పాటు చేశారు. తిమ్మాపూర్, రామన్నపేట రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారిన్షక సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వార్షిక సంవత్సరంలో (2021-22) గ్రామాల్లో చేపట్టిన పనులు, వ్యాపారాల లావాదేవీల గురించి రైతులకు వివరించడం జరిగింది. రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ద్వారా గ్రామంలో ఇన్పుట్ అవుట్ లెట్ ఓపెన్ చేపించి అందులో రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో తీసుకురావడం జరిగింది. ఈ సీజన్లో 95 వేల వరకు వ్యాపారం చేపట్టడం జరిగిందని, భవిష్యత్తులో చేపట్టబోయే వ్యాపారాల గురించి రైతులతో చర్చించి వ్యాపార ప్రణాళిక చేయాలని తీర్మానించారు. అంతేకాకుండా రైతులు పంట పండించిన పంట ఉత్పత్తులను మార్కెటింగ్ చేయాలని ప్రణాళిక చేశారు. రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్‌లో రామన్నపేట నుండి నూతన డైరెక్టర్ల ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రామన్నపేట సర్పంచి దుమ్ము ఆనంద్ మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం రైతులు సమిష్టిగా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. నాబార్డు, సేవ్స్ సంస్థ ద్వారా రైతులు మరిన్ని ప్రయోజనాలు పొందాలన్నారు.

# ఈ నెల 20న జిల్లా స్థాయి నేషనల్ చిల్డ్రన్ సైన్స్ ప్రదర్శనలు





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లాను జాతీయ సైన్స్ ప్రదర్శనలు నిర్వహించేలా ఉపాధ్యాయిలు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి రాధకిషన్ అన్నారు. గురువారం జిల్లా సమీకృత కార్యాలయం అడిటొరియంలో సైన్స్, గణిత ఉపాధ్యాయిలకు ఒకరోజు జిల్లా సాయి ఇన్స్ పైర్ అవార్డులపై అవగాహన కార్యక్రమం నిర్వహంచారు. ఈ సందర్భంగా డిఈవో రాధకిషన్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జిల్లాను అవార్డు పోందేల ప్రదర్శనాలు రుపోందించాలని అన్నారు. గత నాలుగు సంవత్సరాలు జరుగుతున్న సైన్స్ ప్రదర్శనలో జాతీయ అవార్డుకు ఎంపికకావడం జరిగిందన్నారు. విద్యార్థుల సృజనాత్మకతతో ప్రదర్శనాలు తయరుచేసి ప్రదర్శించాలని అన్నారు. ఈ నెల 5న నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్ట్ ప్రజెంటేషన్ రిజిస్టేషన్ చేసుకోవాలని అన్నారు. పాఠశాలలో ఇన్నోవేషన్ చాలెంజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. డిసెంబర్‌లో జరిగే జాతీయ స్థాయి ప్రదర్శనకు సంస్థిలను చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అంజనేయిలు, సెక్టార్ ఆపీసర్ శైలజ, ఎన్‌సిఎస్‌సి అకాడమిక్ కోఆర్డినేటర్ దరిపల్లి శ్రీనివాస్, పులి రాజా, తిరుపతి, మహేష్, చంద్రం, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మాటలతో మభ్యపెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

- భారతజాతిని ఏకం చేసేందుకు జోడో యాత్ర
- జోడో యాత్రకు స్వచ్ఛందంగా తరలి రావాలి
- రైతులను విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
- జుక్కలుకు ఈ నెల 7న జోడు యాత్రకు
- జగిత్యాల జిల్లా నుండవి తరలి రావాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అధికారమే లక్ష్యంగా దేశంలో బిజెపి మత విద్వేషాలను రెచ్చగొగుతూ, రాష్ట్రంలో టిఆర్ఎస్ పథకాల పేరు మార్చుతూ ప్రజలను మభ్యపెడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని, ఉద్యోగ కల్పనను విస్మరించి, స్వయం ఉపాధి పథకాలను కూడా నిర్వీర్యం చేస్తున్నారని పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి విమర్శించారు. కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ, విభజించి, పాలించే కుట్రను నిలువరించేందుకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను చేపట్టారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రలోని ఆయన నివాసంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరిస్తూ, ప్రజలను చైతన్యపరుస్తూ, అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకు వచ్చేందుకు, కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో చేపట్టారని అన్నారు. స్వచ్ఛందంగా తరలి రావాలని, తెలంగాణ రాష్ట్రంలోని జుక్కల్ ప్రాంతంలో జోడో యాత్రలో పాల్గొనేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలి రావాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.

**ప్రకటనలకే పరిమితం...:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనలకే పరిమితం అవుతున్నాయని ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి విమర్శించారు. 8 ఏళ్లుగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల పేరిట రాష్ట్ర ప్రభుత్వం కాలం వెల్లదిస్తోందని అన్నారు. రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్ చూపిస్తే సిఎం కెసిఆర్‌కు పాలాభిషేకం చేస్తానని సవాలు విసిరారు. పంట రుణంపై 4 శాతం రాయితీ ఎత్తివేసింది నిజం కాదా, దీర్ఘకాలిక రుణాలపై 6 శాతం రాయితీ తొలగించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాయితీలు అన్ని ఎత్తివేసి, రైతుబంధు ఇస్తున్నామని చెప్పడం హాస్యస్పదమన్నారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో పరోక్షంగా మిల్లర్లకు సహకరిస్తున్నారని ఆరోపించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి 15 రోజులు గడుస్తున్నా తూకం వేయడం లేదని, త్వరితగతిన తూకం వేయడం ప్రారంభించాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్ పాలనలో నిరుపేదలకు లబ్ది...:** యూపీఏ పాలనలో ఇల్లులేని నిరుపేదలకు స్థలం కేటాయించి, ఇల్లు కట్టించిన ఘనత కాంగ్రెస్‌దేనని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించామని అన్నారు. బిజెపి ప్రభుత్వం రైతు రుణమాఫీ విస్మరించి, బడా వ్యాపారులకు లక్షల కోట్లు రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిరుపేదలకు 20 లక్షల ఎకరాల భూమి పంపిణీ చేశామని అన్నారు.

**కేంద్ర,ర్ట్రాష ప్రభుత్వాల పాలన తీరుతో ప్రజాస్వామ్యం అపహాస్యం...:** ప్రత్యక్షంగా ఎన్నికల్లో గెలవలేక టిఆర్ఎస్, బిజెపిలు ఎమ్మెల్యేల కొనుగోలు పర్వానికి తెరలేపిన ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని జీవన్‌రెడ్డి విమర్శిచారు. డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కాశ్వీర్ నుండి కన్యా కుమారికి పాదయాత్రలో భాగంగా ఈ నెల 7న జుక్కల్ ప్రాంతానికి రాబోతున్నందున జగిత్యాల జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మన్సూర్, రమేష్‌బాబు, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, దేవేంధర్‌రెడ్డి, రమేష్‌రావు, గాజుల రాజేంధర్, జగదీష్, ఇబ్రహీం, మహిపాల్, విజయ్, రాధాకిషన్, ప్రసాద్ పాల్గొన్నారు.

# వ్యాధుల నుంచి రక్షణకు టిడి వ్యాక్సిన్ తప్పనిసరి

మొదటి పేజీ తరువాయి...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ధనుర్వాతం, కంటసర్పి వ్యాధుల నుంచి రక్షణ పొందుటకు టెటసన్ డిప్తీరియా (టిడి) వ్యాక్సినేషన్‌ను పిల్లలకు తప్పనిసరిగా వేయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశంలో పాఠశాలలో ఐదవ, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వేయు టిడి వ్యాక్సినేషన్‌పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 7 నుంచి 19 వరకు ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఐదవ, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తప్పనిసరిగా టిడి వ్యాక్సినేషన్ వేయించాలని, ఇందుకు గాను ముందస్తుగా పాఠశాలలో నిర్ణీత తేదీలో టిడి వ్యాక్సినేషన్ వేస్తున్నట్లు పిల్లల తల్లిదండ్రులకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ద్వారా తెలిపి, పిల్లల అందరూ వ్యాక్సినేషన్ తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇది వరకే వ్యాక్సినేషన్ తీసుకొని ఆరు నెలలు పూర్తి కానీ వారు మరల తీసుకోరాదని తెలిపారు. జిల్లాలో చదువుతున్న 9095 మంది పదవ తరగతి, 11,240 మంది ఐదవ తరగతి విద్యార్థులకు నవంబర్ 7 నుంచి 19 వరకు ప్రత్యేక క్యాంప్‌లు నిర్వహించి వ్యాక్సినేషన్ వేయనున్నట్లు తెలిపారు. ఈ వ్యాక్సిన్‌తో ఏ విధమైన దుష ్రరిణామాలు ఉండవని, ఈవ్యాక్సిన్ కొత్తది కాదని, సార్వత్రిక వ్యాధి నిరోధక టీకా కార్యక్రమంలో ఉన్నదేనని తెలిపారు. అంతకు ముందుజిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా టిడి వ్యాక్సినేషన్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, డిఈఓ మాధవి, డిడబ్ల్యూఓ రౌఫ్ ఖాన్, బిసి వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పి.కృపాబాయి, డాక్టర్ ఎం.రవి సింగ్, 108 సర్వీసెస్ అధికారి షేక్ సలీం, బి.సంపత్, విద్యా శాఖ కో ఆర్డినేటర్ జక్కం శ్రీనివాస్ తదితరులున్నారు.



## గురుకుల పాఠశాలను సందర్శించిన ఐఏఎస్ బృందం



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మండలంలోని దేవంపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను శిక్షణ ఐఏఎస్ నలుగురు బృందం సభ్యులు గురువారం సందర్శించారు. సందర్శనలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందిస్తున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం దేవంపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి గురుకుల పాఠశాల పనితీరుపై పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా?లేదా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి డైనింగ్ హాల్లో శిక్షణ ఐఏఎస్ బృందం భోజనం చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఐఏఎస్ లు దిగంత్ నాయక్, లోకేష్ భరద్వాజ్, రవునాక్ గోయల్, ముధం అనిరుద్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, డాక్టర్ వినీత, సీహెచ్‌వో రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ పుత్రునికి లక్ష్మీ కటాక్షం కరువు

- రెక్కాడితే గాని డొక్కనిండని నిరుపేద కుటుంబం
- పేదరికం జయించి ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థి
- లక్ష్మీ కటాక్షం కోసం ఎదురుచూపు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** సరస్వతీ పుత్రునికి లక్ష్మీ కటాక్షం కరువైంది. రెక్కాడితే కానీ డొక్క నిండని నిరుపేద కుటుంబం వారిది. ఆ పేదరికమే జయంత్‌ని ఆలోచింపజేసింది చదువు ఒక్కటే మార్గమని కష్టపడి చదివి పేదరికాన్ని జయించి ఎంబిబిఎస్ సీటు సంపాదించాడు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని ధర్మారం 2వ వార్డుకు చెందిన మోతే అశోక్ రాణి దంపతుల కుమారుడు మోతే జయంత్ పేద కుటుంబంలో పుట్టి పెరిగి సోషల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుకుని ఎంబిబిఎస్ సీట్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూనే పేద కుటుంబంలో జన్మించిన తన కొడుకు కనీసం ఫీజు కట్టే స్థితిలో కూడా లేమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జయంత్ 1వ తరగతి నుండి 6వ తరగతి వరకు జిల్లా పరిషత్ పాఠశాల ఇల్లందకుంటలో చదివాడు. 10వ తరగతి మానకొండూరులోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యను అభ్యసించి ఇంటర్మీడియట్ హైదరాబాద్‌లోని గౌలిదొడ్డి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో పూర్తి చేశాడు. గురువులు నేర్పిన పాఠాలు ఒక వైపు తన పేదిరికం రెండింటిని ఆవలింపు చేసుకుని కష్టపడి చదివి ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో 463 మార్కులతో 2700 ర్యాంకు సాధించి నిజామాబాద్ గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు. ఈనెల 8వ తారీఖు నిజామాబాద్ గవర్నమెంట్ కళాశాలలో ఫీజు చెల్లించి ప్రవేశం పొందాలి. పైన నాలుగు రేకులు చుట్టూ కవర్లతో కప్పుకుని చిన్న పూరిగుడిసెలో ఉంటూ తండ్రి ఆటో అద్దెకు తీసుకుని జీవనం కొనసాగిస్తున్నాడు. పేద తల్లిదండ్రులు అంత మొత్తం ఫీజు చెల్లించే ఆర్థిక స్తోమత లేదంటున్నారు. పెద్ద మనసుతో దాతలు ముందకు వచ్చి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని జయంత్ తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. దాతల సహాయంతో మెడిసిన్ విద్యను పూర్తి చేసి భవిష్యత్తులో పేదవారికి సేవ చేస్తానని జయంత్ అంటున్నాడు. దాతలు సహాయం చేయాల్సిన అకౌంట్ వివరాలు మోతే జయంత్ తండ్రి స్వామి, యూనియన్ బ్యాంక్, అకౌంట్ నెంబర్ 026312010000566, బ్రాంచ్ : జమ్మికుంట, ఐఎఫ్ఎస్‌సి కోడ్ : యుబిఐఎన్ 0802638, వివరాల కోసం 9392537996కు సంప్రదించాలని కోరారు.

# కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర

**- దళారులను నమ్మి మోసపోవద్దు**
**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొలిమికుంట, కాట్నపల్లి, సాంబయ్యపల్లి, కొనేరుపల్లి, గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకెపివరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యంవిక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ప్రభుత్వం వద్దు ఏ గ్రేడుకు 2060 రూపాయలు, బి గ్రేడుకు 2040 రూపాయలు మద్దతు ధర చెల్లిస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యంతీసుకువచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేసేలా అన్ని చర్యలు తీసు కుంటామని అన్నారు. అనంతరం కొలిమికుంట గ్రామంలోగత వర్షా కాలంలో ఇండ్లు కూలిపోయిన నలుగురు వ్యక్తులకు ప్రభుత్వం నుండి 12800 రూపా యలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, లింగంపెలి ్లలావణ్య, పెద్ది శంకర్, నాగిరెడ్డి, పార్టీ అధ్యక్షులు



వెల్మ శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, అనిల్, మాజీ సర్పంచ్ నెరుమట్ల మల్లేశం, చొక్కల్ల కనుకయ్య, సత్తు నర్స య్య, సత్తు తిరుపతి, ఆకుల సురేష్, గన్నుశ్రీనివాస్ రెడ్డి, చీకట్ల రాజశేఖర్, ఐకెపి ఎంపిఒ నర్మద, ఆర్ఐ ట్రిపుల్ సింగ్, ఏఈఒ రైతులు మహిళలు తదితరులు పాల్గోన్నారు.

## అభివృద్దికి రాష్ట ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అభివృద్దికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని 6వ వార్డు పరిధిలోని గాందీనగర్‌లో ఉన్న చింతలబడి ప్రాథమిక పాఠశాల పున: నిర్మాణ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను ప్రారంబించి మాట్లాడారు. వార్డు కౌన్సిలర్ జిల్లా కౌన్సిల్ ఫోరం అద్యక్షులు వడ్లూరి గంగరాజు ఎమ్మెల్యేకు పూలబోకే అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐటిశాఖమంత్రి కెటి రామరావు నుండి పట్టణాభివృద్దికి నిధులు తీసుకువచ్చానని త్వరలోనే సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్ దండెజమున క్రిష్ణ, మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్, ఎఇ ఆసీఫ్, టిఆర్ఎస్‌పార్టీ మండల శాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మంగళపల్లిస ర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, 6వ వార్డు నాయకులు అన్నాడి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి వడ్లూరి శోభన్‌బాబు, వడ్లూరి శ్రీనివాస్, వడ్లూరి వెంకటస్వామి, కోదాటి రాజయ్య, బత్తిని రాజేందర్, చీకట్ల లచ్చయ్య, తదితరులు పాల్గోన్నారు.

## పుట్టినరోజు వేడుకలు జరిపిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త,గంగాధర



గంగాధర మండల టిఆర్ఎస్‌యూత్ మండలాధ్యక్షులు సుంకె అనిల్ పుట్టిన రోజు వేడుకలును చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ గురువారం జరిపారు. కెక్‌కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్‌మండలాధ్యక్షులు నవీన్‌రావు,నాయకులు ఆకుల మధూసూధన్, అజేయ్, సురేష్‌ఖ, మ్యాక వినోద్, శ్రీను, సురేష్, తదితరులు ఉన్నారు.

## యూనియన్ బ్యాంక్‌లో షీటీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




జిల్లా ఎస్పీ సింధూ శర్మ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జగిత్యాల శాఖ వారి ఆధ్వర్యంలో బ్యాంక్ సిబ్బందికి,కస్టమర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో మహిళల హక్కులు,రక్షణకు షీటీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు.అదే విధంగా షీటిం పని విధానాలు 1.గుడ్ టచ్ బ్యాడ్ టచ్,2.చిల్డ్ మ్యారేజ్,3.డయల్ 100 ఇన్ ఎమర్జెన్సీ,4.సేఫ్టీ ఆండ్ సెక్యూరిటీ ఆఫ్ హుమెన్ తదితర వాటిపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో షీటీం ఎఎస్సై వాలీబెగ్,మహిళా కానిస్టేబుల్స్ సౌజన్య,పూజిత,మేనేజర్ గౌతమ్ లక్ష్మినారాయణ,బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువుకట్టను ఆక్రమించుకుని మిర్చిపంటను సాగుచేస్తున్న వైనం..!

**- ఫిర్యాదుచేసినా పట్టించుకోని అధికారులు**

మంథని రూరల్ - ప్రభాతవార్త

ప్రజలకు ఉపయోగ పడే చెరువు రైతులకు సాగునీటిని అందించే చెరువుకట్టను వదిలే యకుండా ఏకంగా చెరువుకట్టను సాగుచేసుకుని దానిపైన ఏకంగా మిర్చిపంటను పండిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవటంతో గ్రామ స్థులు ఆందోళన చెందుతున్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి మంథని మండలంలోని బిట్టుపల్లి పెద్దచెరువు ఆనకట్టను ఏకంగా సాగుచేసుకుంటూ మిర్చిపంటను వేసి పండించు కుంటున్నను రెవెన్యూ అధికారులు పట్టించుకో కపోవటంతో కబ్జాదారులు ఇష్టారాజ్యంగా అడ్డుఅదుపు లేకుండా కబ్జాచేసుకుంటున్నారు. కబ్జాదారులు గ్రామాల్లో వాగులు, వంకలు, బావులు, గుట్టలు అనే తేడా లేకుండా ఎక్కడ ఖాళీ స్థలం ఉన్నా, ప్రభుత్వ స్థలం ఉన్నా అక్కడ కబ్జాదారులు ఆక్రమణలకు గురిచేస్తున్నారను. వీరి



విషయంపైన గ్రామానికి చెందిన ప్రజాప్రతి నిదులు, రైతులు రెవెన్యూ,వ్యవసాయ,, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినను వారు పట్టించుకోవటం లేదని గ్రామస్థులు పేర్కొన్నారు. ఇదిఇలా ఉండగా గత కొద్ది రోజుల నుండి మండలంలోని బిట్టుపల్లి చెరువు కట్టను తొలగించి కొంతమంది కబ్జాదారుల ఆ క్రమణ చేస్తున్నను పట్టించుకునే వారు లేకుండా పోయారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా కబ్జాదారులకు ఇది స్వర్గదామంగా మారింది. బిట్టుపల్లి పెద్దచెరువు దాదాపు 500 ఎకరాల విసీ_ర్ణం మేరకు సాగు చేస్తున్నారు. అదేవిధంగా చెరువు కట్ట 10మీటర్ల వెడల్పుగా ఉండేది కాని కబ్జాదారులు ఆక్రమించుకుని కట్టపైన సాగు చేస్తుండటంతో ప్రస్తుతం 3మీటర్ల మేరకు మా త్రమే చెరువుకట్ట మిగిలింది. గ్రామానికి చెందిన పెద్దచెరువు కట్ట ఆక్రమణవిషయంపై గ్రామ సర్పంచ్‌తోపాటు ఆయకట్టు రైతులు చెరువుకట్టను ఆక్రమించుకున్న వారిపైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినను ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. చెరువు కట్ట ఆక్రమణకు గురికావటంతో చెరువుకట్ట విసీ_ర్ణం తగ్గటంతో బారీ వర్షాలకు వరదనీరు చెరువులోకి చేరి చెరువుకట్ట ఒక్కసారిగా కుంగిపోయే ప్రమాదం ఉందని పలువురు రైతులు ఆందోళ చెందుతున్నారు. అదేవిధంగా చెరువుకట్టకు ఏదైన ప్రమాదం జరిగితే దీనికింద ఉన్న ఆయకట్టు రైతుల ఆగమయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రమాదం జరుగక ముందే అధి కారులు మేల్కొని తగిన విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పోలీసులు చట్టానికి లోబడి పనిచేస్తారు

**- సిపి సత్యనారాయణ**

వీణవంక, ప్రభాత వార్త:

పోలీసులు చట్టానికి లోబడి శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తారని కరీంనగర్ పోలీస్ కమీషనర్ వి. సత్యనారాయణ అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా గురువారం వీణవంక పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి మాట్లాడుతూ... ఈ నియోజకవర్గంలో మిగతా మండలాల కన్న వీణవంక మండలం భూ వివాదాలతో పాటు రాజకీయ ప్రభావం కల్గినటువంటి వాటిలో విధి నిర్వహణ కత్తి మీద సాము లాంటిందని అన్నారు. స్టేషన్ రికార్డులను పరిశీలించగా నేరాలను తగ్గించడంతో పాటు ఎస్ఐ శేఖర్ రెడ్డి సమర్ధ వంతంగా విధులు నిర్వహించారని కొనియాడారు. పోలీస్ చట్టబద్ధత లేని సంఘటనల్లో తలదూర్చే ఇబ్బందులు ఎదు ర్కొంటారని అన్నారు. దాని బాధ్యత పోలీసు లది కాదని, దానికి ప్రత్యేకంగా మైనింగ్ శాఖ ఉన్నప్పటికి, పోలీసులపై ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. అంతేకాకుండా ఆయధ లైసెన్స్‌లు ఇద్దరికి ఇచ్చామని, నేను హామీ ఇచ్చినప్పటికి విచ్చలవిడీగా జారీ చేశారని అసత్య ప్రచారం చేస్తూన్నారని అన్నారు. వాటిని తీసుకున్న వారు లాభానికన్న నష్టమే ఎక్కువగా జరగవచ్చని అన్నారు. పొందిన వారు దుర్వినియోగానికి పాల్పడితే ఆయుధాన్ని తీసుకుని కేసులు నమోదు



చేస్తామన్నారు. ఎప్పుడైనా పోలీసులు చట్టం ప్రకారమే విధులు నిర్వహిస్తారని తెలిపారు. ప్రప్రధమంగా తనిఖీకి విచ్చేసిన సిపి ని అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో మొక్కలు నాటారు. ఈ సమావేశంలో ఏసిపి కోట్ల వెంకట్ రెడ్డి, జమ్మికుంట పట్టణ సిఐ రాంచందర్ రావు, ఎస్ఐ శేఖర్ రెడ్డితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికులకు భీమా సౌకర్యం కల్పించాలి

**- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

కొడిమ్యాల ప్రభాత వార్త:

కొడిమ్యాల మండలం సూరంపేట గ్రామానికి చెందిన అక్కనపెల్లి రాయమల్లు ఉపాధికోసం గల్ఫ్ వెళ్ళి గల్ఫ్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, గురువారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మేడిపల్లి సత్యం రాయమల్లు కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి గంగవ్వ, కుమారుడు భరత్‌ను ఓదార్చారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉపాధి కోసం గల్ఫ్ బాట తెలంగాణ బిడ్డలు ఏటా దేశానికి కోట్లాది రూపాయలు విదేశీ మారక ద్రవ్యం, తెలంగాణ రాష్ట్రానికి పన్ను రూపంలో ఆదాయం సమకూరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గల్ఫ్ కార్మికుల సంక్షేమం కొసం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శించారు.



తెలంగాణ రాష్ట్రం నుండి 10 లక్షల మందికి పైగా ఉపాధికోసం ఉన్న ఊరిని, కన్న వాల్లను విడిచి గల్ఫ్ బాట పడుతున్నవారు అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి మృతి చెందినవారి శవ పేటికలు సంవత్సరానికి 200 వస్తున్నాయని, వీరికి ప్రభుత్వాలు ఎటువంటి సాయం అందించడం లేదని అన్నారు. గల్ఫ్ కార్మికులకు 5 లక్షల భీమా వర్తింపజేసినా 10 కోట్ల భారం మాత్రమే పడుతుందన్నారు. గల్ఫ్ కార్మికులందరికీ ప్రవాసి ప్రమాద భీమా యోజన కల్పించాలి. గల్ఫ్‌లో మృతి చెందిన అక్కినపెల్లి రాయమల్లు కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ. 5 లక్షల సాయం అందించాలని , ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకుల పాఠశాలలో సీట్లు కేటాయించాలి, రేషన్ కార్డుల్లో పేర్లు తొలగించకుండా యధావిధిగా కొనసాగించాలి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి మేడిపల్లి సత్యం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నాగభూషన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి, మాజీ యంపిటిసి చంద్రమోహన్‌రెడ్డి, దాసరి లక్ష్మన్, వార్డు సభ్యులు చిలువేరి ప్రసాద్, జితేందర్‌రెడ్డి, పిడుగు లక్ష్మారెడ్డి, ఆదిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు సోమ వెంకటేష్, శ్రావణ్, విజయ్ పాల్గొన్నారు.

## శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

మల్యాల, ప్రభాత వార్త:



నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ నూకపల్లి శిక్షణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు ఉచిత శిక్షణను అందించిన అనంతరం మహిళలకు కుట్టు మిషన్లతో పాటుగా శిక్షణ సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అసిస్టెంట్ లేబర్ కమీషనర్ రాజేశ్వరమ్మ, న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్ కుమార్, అరుణ, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు నుండి మంచిర్యాలకు కార్తీకమాసం స్పెషల్ బస్సు సౌకర్యం

మల్యాల, ప్రభాత వార్త:



కార్తీక మాసం సందర్భంగా జగిత్యాల ఆర్టీసీ డిపో అధికారులు ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు నుండి మంచిర్యాల వరకు స్పెషల్ బస్సు ను ప్రారంభించారు. కార్తీక మాసంలో ధర్మపురి క్షేత్రం, నది స్నానం, ప్రత్యేక దర్శనాలతో పాటు ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ అధికారులు కొండగట్టు, ధర్మపురి క్షేత్రాలతో పాటు మంచిర్యాల వరకు ఆర్టీసీ బస్సు ను నడుపుతున్నారు. ప్రతి రోజు రెండు ట్రిప్పులు నడుపుతున్నట్లు, ఉదయం జగిత్యాల డిపో నుండి బయలుదేరి కొండగట్టు నుండి జగిత్యాల, ధర్మపురి లక్షెట్టిపేట, మంచిర్యాల వరకు తిరిగి అక్కడ నుండి కొండగట్టు వరకు ఈ బస్సు ను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ వెంకట నరసప్ప తెలిపారు.

## నేడు మల్యాల మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం కొండగట్టు 33 కెవి విద్యుత్ లైన్‌లో స్పెషల్ మెయింటెనెన్స్ పనులు నిర్వహిస్తున్నందున మండలంలో ఈనెల 4 శుక్రవారం రోజున విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మల్యాల విద్యుత్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రాజా బ్రహ్మాచారి ఒక ప్రకటనలో తెలిపారు. దీని వలన మండలంలోని కొండగట్టు, తాటిపల్లి, తక్కలపల్లి విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో గల గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతున్నందున వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

రుద్రంగి, ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన రూ.1 లక్ష 64 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పిటిసి గట్ల మీనయ్యలు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఆపద సమయంలో అండగా నిలుస్తుందన్నారు. చెక్కుల మంజూరు పట్ల సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్, ఎమ్మెల్యే రమేష్‌బాబులకు లబ్ధిదారుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన బిజెపి నాయకులు

### - 2023లో టిఆర్ఎస్ పార్టీ పతనం ఖాయం
### - బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్

జమ్మికుంట, ప్రభాత వార్త:



2023లో టిఆర్ఎస్ పార్టీ పతనం ఖాయమని బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్ అన్నారు. బిజెపి పార్టీ జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్ మాట్లాడుతూ.... కేసీఆర్ తాను మునుగోడులో ఓటమి జీర్ణించుకోలేక ఎమ్మెల్యేలు, మంత్రులను మొన్న ప్రచారం ముగిసిన నాటి నుంచి ఇప్పటివరకు ఎమ్మెల్సీలను, మంత్రులను ఇక్కడే ఉంచి బిజెపి నాయకులను బెదిరిస్తూ దాడి చేయించడం జరుగుతున్నదని, దీన్ని ప్రజలు గమనిస్తున్నారని ఇది తెలిసిన వెంటనే బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ హైదరాబాద్ నుండి బయలుదేరి మునుగోడు, అబ్దుల్లాపూర్ మెట్ వద్ద బలవంతంగా పోలీసులు అరెస్టు చేయడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడానికి ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. బిజెపి కార్యకర్తలం గానీ నాయకులను గాని నువ్వు ఎంత ప్రలోభాలకు గురి చేసిన మునుగోడులో బిజెపి అభ్యర్థి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డిని ప్రజలు అత్యంత భారీ మెజార్టీతో గెలిపిస్తున్నారని, ఎన్ని సర్వేలు నిర్వహించిన టిఆర్ఎస్ ఓటమి, బిజెపి గెలుపు ఖాయమని తెలిసిన వెంటనే కేసీఆర్ చిల్లర రాజకీయాలు చేయడం జరుగుతున్నదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, మోతె స్వామి, ఇటుకల స్వరూప, కైలాస కోటి గణేష్, మోడం రాజు, ఠాగూర్ రాజేష్, గర్రెపల్లి నిరూపరాణి, బూరుగుపల్లి రామ్, ఇల్లందుల శ్రీనివాస్, గట్టు రాకేష్, నాగపూర్ విజయ్, ముకుంద సుధాకర్, కుంబాల వెంకట రాజు, కేశవ స్వరూప, రేవెల్లి వెంకటస్వామి, రెడ్డి సాగర్, గురుకుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా కరీంనగర్ పట్టణంలోని అల్గునూర్‌లో అల్లు అర్జున్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు తమ్మనవేణి అంజి యాదవ్ ఆధ్వర్యంలో మల్లన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అల్లు అర్జున్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు తమ్మనవేణి అంజి యాదవ్ మాట్లాడుతూ... కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొంది, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని వేడుకున్నారు. జన్మదిన వారోత్సవాలు వారం పాటు కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పొనగాని సంపత్, శ్రీనివాస్, శంకర్, ఓదెలు, వేణు, మహేష్, సంతోష్, రాజు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

శంకరపట్నం, ప్రభాత వార్త:



తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం, సిఎం కేసీఆర్ పాడి రైతుల అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులకు అందజేస్తున్నట్లు సర్పంచ్ భద్రయ్య అన్నారు. గురువారం శంకరపట్నం మండలం కల్వల గ్రామంలో పశువులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భద్రయ్య ముఖ్య అతిథిగా హాజరై ఉచిత పశు వైద్యం ప్రారంభించి మాట్లాడుతూ... తెలంగాణలో సిఎం కేసీఆర్ పాడి పశువుల అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పాడి రైతులకు అండగా ఉండి అర్హులకు రాయితీలపై పాడి పశువులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. పాడి రైతులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొలంగూర్ పశు వైద్య అధికారి డాక్టర్ మాధవ రావు, సిబ్బంది అమీర్ ఖాన్, గోపాల మిత్రులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన టిఆర్ఎస్ నాయకులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని స్థానిక గాంధీ చౌరస్తాలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈటల డౌన్ డౌన్... ఈటల ఖబర్ధర్ అంటూ టిఆర్ఎస్ నాయకులు ఈటల దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు దేశిని కోటి, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు టంగుటూరి రాజ్‌కుమార్, టిఆర్ఎస్ నాయకులు, యువకులు, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 8న చంద్రగ్రహణం మూలంగా అంజన్న ఆలయం మూసివేత

మల్యాల, ప్రభాత వార్త:



ఈనెల 8న మంగళవారం సంపూర్ణ చంద్ర గ్రహణం మూలంగా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో అన్ని రకాల అర్జిత సేవలను నిలిపివేయడంతో పాటుగా చంద్రగ్రహణం వల్ల ఆలయ ద్వార బంధనం చేయనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 8న ఉదయం 6 గంటలలోపే ఆలయంలో నిత్య ఆరాధన మహా నివేదన, స్వామి వార్లకు నిత్య కైంకర్యాలను నిర్వహించిన అనంతరం ఆలయ ద్వారాలను మూసి వేయడం జరుగుతుందన్నారు. తిరిగి మర్నాడు బుధవారం ఉదయం 5 గంటలకు సంప్రోక్షణ, తిరుమంజనం, నిత్య ఆరాధన, మహా నివేదన అనంతరం ఉదయం 9 గంటల నుండి భక్తులకు సర్వ దర్శనానికి వివిధ రకాల ఆర్థిక సేవలకు అనుమతి కల్పించనున్నట్లు భక్తులు సహకరించాలని ఈ సందర్భంగా ఆలయ ఈవో పేర్కొన్నారు.

## మానవత్వం చాటిన ప్రజాప్రతినిధులు

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని గోపాల్‌రావుపల్లె గ్రామానికి చెందిన ఆలూరి వెంకటరామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వెంకట్రామయ్య కుటుంబానికి తమవంతు సాయంగా పాపయ్యపల్లె గ్రామ సర్పంచ్ నక్క రేవతి కొమురయ్య 50 కేజీల బియ్యం, గోపాల్‌రావుపల్లి గ్రామ ఉపసర్పంచ్ నక్క సతీష్ యాదవ్ 1000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సాయం అందించిన సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, మహిపాల్, రవి, తుడుము శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# వాడీవేడీగా మండల సర్వసభ్య సమావేశం

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**

గంభీరావుపేట మండల సర్వసభ్య సమావేశం వంగ కరుణ ఆధ్వర్యంలో వాడీవేడీగా సాగింది. గ్రామాల్లో పెండింగ్ పనుల సమస్యలపై ప్రజాప్రతినిధులు లేవనెత్తారు. మిషన్ భగీరథ మంచి నీటి పైప్‌లైన్ లీకేజీ అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని, ఉపాధిహామీ పనుల్లో రైతులు రైతు కల్లాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా రైతులు చేసుకున్న కల్లాలకు ఇంతవరకు బిల్లులు రాలేదని అలాగే ఉపాధిహామీదార మొక్కలు నాటడం, కరెంటు స్తంభాలు కిందనే నాటుతూ ఏపుగా పెరగగానే మళ్లీ కొట్టేస్తున్నారని అన్నారు. స్తంభాల కింద మొక్కలు నాటవద్దని నాగంపేట ఎంపీటీసీ నాగభూషణం సభలో లేవనెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఆసరా ఫించన్ కార్డులు ఇవ్వడానికి పంచాయతీ కార్యదర్శులు ఇల్లు ట్యాక్స్ కడితేనే కార్డులు ఇస్తామని లబ్ధిదారులను అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని సముద్రలింగాపూర్ ఎంపీటీసీ ఆరోపించారు. మండల కేంద్రంలో ఏరియా ఆసుపత్రికి అర్ధరాత్రి కడుపునొప్పి భరించలేక వెళ్లగా వైద్యులు అందుబాటులో లేక రోగులను తిప్పి పంపించారని 24 గంటలు ఉండవలసిన వైద్యులు పేరుకే పెద్ద ఆసుపత్రి విమర్శించారు. ఆసుపత్రికి రాని వైద్యులపై తీర్మానం చేసి పై అధికారికి పంపించాలని ఎంపిటిసిలు డిమాండ్ చేశారు. అంతేగాక లింగన్నపేట, గంభీరావుపేట మధ్య బ్రిడ్జిని ఎప్పుడు నిర్మిస్తారని ప్రజాప్రతినిధులు అడుగగా, ప్రతిపాదనలు పంపించామని అధికారులు తెలిపారు. గంభీరావుపేట ఎంపిటిసి నాగారపు భాగ్య కాలనీలో నూతన పోలు వేయాలని తీర్మాణం చేసినప్పటికీ మూడుసార్లు సర్వసభ్య సమావేశాల్లో లేవనెత్తినా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా కాలనీలో నూతన స్తంభాలు వేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆసరా ఫించన్ కార్డుదారులకు ఖాతాలో డబ్బులు పడడం లేదని, లబ్ధిదారులు పలుమార్లు మండల పరిషత్ కార్యాలయం చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కరుణ మాట్లాడుతూ సభలో లేవనెత్తిన సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని గతంలో సభలో తీర్మానం చేసిన వంటి సమస్యలే పూర్తి కాలేదని ఈ సభలో నూతన సమస్యలు పనులు వంటివి తీసుకోవడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లత, జడ్పీ కోఆప్షన్ హైమద్, ఎంపిడివో శ్రీనివాస్, మండల తహసీల్దార్ మధుసూదన్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

### - బీఎస్పీ మండల అధ్యక్షులు రమేష్

**చందుర్తి, ప్రభాతవార్త :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని చందుర్తి మండల బిఎస్పి అధ్యక్షులు కోరుట్ల రమేష్ అన్నారు. గురువారం చందుర్తి మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్ మండలం రావులపల్లి గ్రామంలో రఘు అనే రెడ్డి మానవ మృఘం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని పట్ట పగలు ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు. ఇతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అయిన ఒక మహనీయుని విగ్రహాన్ని ధ్వంసం చేయడం దుర్మార్గమైన చర్య ఇతనిపై శిక్ష పడేంత వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. వెంటనే ప్రభుత్వం అరెస్టు చేసి శిక్షించాలని మునుగోడు ఉప ఎన్నికల్లో బహుజనులు ఏకం కావడాన్ని చూసి ఇట్లాంటి దుర్మార్గులు ఓర్వలేక బహుజనుల అస్తిత్వం మీద దెబ్బ కొట్టడానికి చేస్తున్న దుచర్యను ఖండిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేక ం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ ఉపాధ్యక్షులు పసుల రవీందర్, కోశాధికారి ముదిగంపల్లి రాములు, ప్రధాన కార్యదర్శి ముదిగంపల్లి బాబు, కమలాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## బాలల పరిరక్షణ అందరి బాధ్యత

**చందుర్తి, ప్రభాతవార్త :**

బాలల పరిరక్షణ అందరి బాధ్యత అని చందుర్తి మండలం మూడపల్లి సర్పంచ్ చిలుక అంజిబాబు అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం నేతృత్వంలో సర్పంచ్ అంజిబాబు అధ్యక్షతన గురువారం సమావేశాన్ని నిర్వహించారు. గ్రామ బాలల పరిరక్షణ కమిటీ సభ్యులకు శిక్షణ ఇచ్చారు. 0 నుండి 18 సంవత్సరాలలోపు పిల్లల యొక్క సమస్యల గురించి సమావేశంలో చర్చించారు. బాల్య వివాహాలను అరికట్టాలని, పిల్లలపై అత్యాచారాలు, అక్రమ దత్తతని అడ్డుకోవాలని, భిక్షాటన చేయు పిల్లలు ఇంకా ఏ విధమైన పిల్లల సమస్యలు ఉన్నా ఈ కమిటీ పరిష్కరించుకోవాలని లేనిచో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఇంకేమైనా సమస్యలు ఉంటే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. బాలల హక్కులను పరిరక్షించడం, గ్రామాన్ని బాలల స్నేహపూరిత గ్రామంగా తీర్చిదిద్దడమే ఈ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని సామాజిక కార్యకర్త విజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి, అంగన్వాడీ ఉపాధ్యాయులు పద్మ, రాధిక, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - సింగిల్విండో చైర్మన్ శ్రీనివాస్

**చందుర్తి, ప్రభాతవార్త :**

రైతుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేమయని సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అన్నారు. గురువారం చందుర్తి మండలంలో రామన్నపేట, తిమ్మాపూర్ గ్రామాల్లో చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రమేష్‌బాబు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటూ ఈ సీజన్‌కు సంబంధించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో రైతులకు చందుర్తి సింగిల్విండో పరిధిలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్పంచ్ దుమ్ము ఆనంద్, తిమ్మాపూర్ సర్పంచ్ అట్టపల్లి రమ్య, ఉపసర్పంచ్‌లు చింతం భూలక్ష్మి, ఏరువ తిరుపతి, సింగిల్విండో డైరెక్టర్లు గుడిసె రమేష్, బొడ్డు మణెమ్మ, అంచ శ్రీహరిరెడ్డి, నాయకులు పోతరాజు నాగేష్, తిప్పని అజయ్, పోతరాజు తిరుపతి, నరేష్, సింగిల్విండో ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎగుమామిడి గంగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం అవివేకం

**చందుర్తి, ప్రభాతవార్త :**

జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్ మండలంలోని రేవుపల్లి గ్రామంలో



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అని మాల మహానాడు నాయకులు అన్నారు. గురువారం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతోన్మాద శక్తులను వెంటనే అరెస్టు చేసి 33 జిల్లాల్లో మహనీయుల విగ్రహాల రక్షణకు సీసీ కెమెరాలు పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని వదిలిపెట్టకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండలశాఖ అధ్యక్షులు నీరటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సిరిగిరి సుధాకర్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, ప్రచార కార్యదర్శి సంటి బాబు, యూత్ అధ్యక్షులు ఉదయ్, జంగం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేసిన కాంగన్ డిస్ట్రిబ్యూటర్స్

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండల కేంద్రంలోని లగిశెట్టి శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు కాంగన్ వాటర్ డిస్ట్రిబ్యూటర్స్ గోగు మల్లేశం, ముంద్రాయి బ్రహ్మచారి, చిలుముల సంతోష్‌చారిలు దుప్పట్లను అందించారు. అలాగే బైరి మల్లేశం అనే కాంగన్ డిస్ట్రిబ్యూటర్ వృద్ధులకు అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలి నుండి వృద్ధులను కాపాడేందుకు దుప్పట్లను అందించామని పేర్కొన్నారు. వృద్ధులకు సేవ చేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లను అందించిన కాంగన్ డిస్ట్రిబ్యూటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగన్ డిస్ట్రిబ్యూటర్స్, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ పాదయాత్రలో చందుర్తి జడ్పిటిసి నాగం

**చందుర్తి, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ తెలంగాణలో చేపట్టిన పాదయాత్రలో చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి నాగం కుమార్ భగవద్గీతను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అవారి రమేష్, భీమ్‌రాజ్ కనకరాజు ఉన్నారు.



## దేశానికి దశ దిశ చూపిన మహనీయుడు
# బాబా సాహెబ్ డా.బిఆర్ అంబేద్కర్

**-రాజ్యాంగ రక్షణకై ఈనెల 28,29న ఛలో ఢిల్లీ**

**-ప్రజా సంఘాల జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు పెట భాస్కర్**

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*



భారతదేశానికి దశ దిశ చూపిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ పటంలో దేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు తాను లిఖించిన రాజ్యాంగమే అని వ వ్యవస్థలకు, మత గ్రంథాలకు మూలవిరాట్‌గా విరసిల్లుతుందని ప్రజా సంఘాల జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు పెట భాస్కర్ తెలిపారు. గురువారం ఖానాపూర్‌లోని ప్రభుత్వ విశ్రాంతి భవన్‌లో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రజా సంఘాల జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు పెట భాస్కర్ మాట్లాడుతూ దేశంలో జీవిస్తున్న ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానవత్వం, సౌభ్రాతత్వాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో అంబేద్కర్ తన జీవిత కాలం అనేక త్యాగాలతో కూడిన పోరాటాలు చేశారాని అలాంటి మహనీయుడికి కృతజ్ఞతగా నూతన పార్లమెంట్ భవనానికి ఆయన పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ పాలన ప్రభుత్వ రంగ సంస్థలన్ని ప్రైవేట్ వ్యక్తులకు ధారదత్తం చేస్తూ రాజ్యాంగాన్ని ముట్టుకోకుండానే సములంగా నిర్జీవ్యం చేయాలని కుట్ర చేస్తుందని దానికి నిరసనగా ఈనెల 28,29లలో ఛలో ఢిల్లీ జంతర్ మంతర్‌లో మహాధర్నా చేపట్టామని ఇట్టి ధర్నాకు అన్ని కుల సంఘాలు, రైతులు, మేధావులు, యువకులు తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఛలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు నేత శ్యాం, మల్లిపల్లి స్వామి, బానవత్ గోవింద్, నవీన్, రాసమల్ల ఆశోక్, ఎర్ర రమేష్, దాసరి రాజేశ్వర్, కొత్త పల్లి మహేంధర్, భూమన్న, లోకిని రాము, షబీ బ్ర్ పాష, ముత్యం, పల్ల రాజేశ్వర్, రాజయ్య, మీర్జా, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల స్కాలర్‌షిప్ కోసం సమావేశం

*చందుర్తి, ప్రభాతవార్త :*



చందుర్తి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇప్పించుటకు గురువారం చందుర్తి తహసీల్దార్ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. చందురి తహసీల్దార్ మజీద్, ఎస్సీ సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్రస్వామి నేతృత్వంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపకార వేతనాల కోసం అర్హత గల ఎస్సీ పిల్లల ధృవీకరణ పత్రాలు సేకరించాలని ఆదేశించగా మండల తహసీల్దార్ ఆధ్వర్యంలో ఎస్సీ విద్యార్థుల స్కాలర్‌షిప్ కోసం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి పాఠశాలలో ఎస్సీ విద్యార్థులు ఎంత మంది ఉన్నారు, ఎంతమంది దరఖాస్తు చేశారు, ఇంకా ఎంతమంది మిగిలి ఉన్నారు అనే వివరాలు సేకరించారు. మండలంలో మొత్తం 252 మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు అర్హత ఉన్నట్లు ఎస్సీ సంక్షేమ అధికారి రవీంద్రస్వామి తెలిపారు. సాధ్యమైనంత తొందరలో విద్యార్థుల వివరాలు పూర్తి చేయాలని తహసీల్దార్ కోరారు. ప్రధానోపాధ్యాయులు వారి విద్యార్థులకు కుల ధృవీకరణ పత్రాలు, ఆదాయ ధృవీకరణ పత్రాలు వెంటనే అందించాలని కోరగా త్వరగా అందజేస్తామని తహసీల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో
# ఓరియంటేషన్ డే

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఓరియంటేషన్ డే నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ట్రినిటి విద్యా సంస్థ చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, జెఎన్‌టియు కొండగటుట కంప్యూటర్ సైన్స అండ్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ సతీష్, మోటివేషనల్ స్పీకర్ శ్రీనివాస్ హాజరై విద్యార్థులను వారి భవిష్యత్ గురించి వివరించారు. కార్యక్రమం డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేషన్, ఎవో సురేష్, రాజిరెడ్డి, విభాగాధిపతులు డాక్టర్ నటరాజన్,డాక్టర్ ఆరిఫ్, స్వాతి, ప్రభాకర్, వెంకటస్వామి, సీనియర్ అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులున్నారు.

# టీబీజీకేఎస్‌లో ముదురుతున్న లొల్లి

**గత రెండు నెలల క్రితం రామగిరి గెస్ట్‌హౌస్‌లో**

**నేడు సోషల్ మీడియా గ్రూపుల్లో**

*రామగిరి, నవంబర్03, ప్రభాతవార్త*



సింగరేణి గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ ఆర్జీ3 ఏరియాలోని నాయకుల్లో గ్రూపుల లొల్లి రోజురోజుకు ముదురుతోంది. దానికి నిదర్శనమే గత రెండు నెలల క్రితం రామగిరి గెస్ట్‌హౌసులో ఒక్కరిపైకి ఒక్కరు మాటయుద్ధం తారాస్థాయికి చేరింది. అయితే ఈ మాటయుద్ధం కాస్తా కుదుతపడింది అనుకునే లోపే మళ్ళీ గురువారం సోషల్ మీడియాలో లొల్లి మొదలైంది. దీంతో సోషల్ మీడియా గ్రూపుల్లో ఉన్న కార్మికులు, కార్మిక (యువ) నాయకులు అసహనంకు గురైతున్నారు. ఈ సోషల్ మీడియాలో మళ్ళీ లొల్లి మొదలవ్వడంకు ముఖ్య కారణం ఈ బుధవారం రామగుండం డివిజన్‌లోని మూడు ఏరియాల్లోని నాయకులతో గోదావరిఖనిలో జరిగిన గుర్తింపు సంఘం అధ్యక్షులు, జనరల్ సెక్రటరీల అధ్యక్షతన (రీజియన్ స్థాయి) స్ట్రక్చర్ మీటింగ్‌కు ఆర్జీ3 ఏరియాలోని పూర్తి స్థాయిలో (కమిటీల్లో) సెంటల్, జీయం మైన్, ఫీట్, బ్రాంచ్, వర్క్‌మేన్ తదితర కమీటిల్లో వివిధ హోదాల్లో పని చేస్తున్న నాయకులతో మాత్రమే మీటింగ్ పెట్టారని తెలుస్తోంది. అయితే రామగుండం డివిజన్‌లోని ఆర్జీ3 ఏరియాలోని ఓ సోషనల్ మీడియాలో (రీజియన్ స్థాయి) స్ట్రక్చర్ మీటింగ్‌కు రెసిడెన్సీయల్ కమీటీ, జీయం కమీటిల్లోని కొందరు, అలాగే తదితర కమీటిల్లో కొనసాగుతున్న నాయకుల్లోంచి సోషల్ మీడియాల్లో వ్యతీరేక పోస్టుల లొల్లి మొదలైంది. అంతే కాదు దీంతో గుర్తింపు సంఘంలోని కొందరు యువనాయకుల్లోంచి, సీనీయర్ నాయకుల్లోంచి మాకు ఆహ్వానం లేనప్పుడు మేం సంఘంలో ఎందుకు మాకు పదవులు ఎందుకని, పదవులు లేని వారిని పిలిచి పదవులు ఉన్నవారికి వెన్నుచూపారని ఆసంతృప్తి వ్యక్తంమైతోంది. వారికే పదవులు కట్టబెట్టండని గ్రూపుల్లో పోస్టులు మోగుతున్నాయి. అయితే రామగిరి మండలంలోని ఆర్జీ3 ఏరియాలోని గుర్తింపు సంఘం నాయకుల్లో గత రెండు నెలల క్రితం రామగిరి గెస్ట్‌హౌసులో ఒక్కరిపైకి ఒక్కరు మాటయుద్ధంతో మొదలైనా ఈ అంతర్గత విభేదాలు నేడు సోషల్ మీడియాలో ముదురుతున్న వ్యతీరేక పోస్టుల లొలి రేపటి రోజుల్లో ఆర్జీ3 ఏరియాలోని గుర్తింపు సంఘంలో ఏం జరుగనున్నదో.? నాయకులేవ్వరు ఎటూవైపు వెళ్లడం జరుగుతుందో.? ఆకాశం లోని చంద్రుని పక్క నున్న చుక్కలు ఎటూవైపు రాలు తాయో సింగరేణి కార్మిక ఎన్నికలే నిర్ణ యించాలి, అధిష్టానం ఆదేశాల మేరకు నాయకుంతా కలిసి పని చేయాలి..గౌతం సింగరేణి గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ అధిష్టానం ఆదేశాలతో మాత్రమే ఆర్జీ3 ఏరియాలోనే కాదు రామగుండం డివిజన్‌లోని మూడు ఏరియాలోని సెంటల్, మైన్, సేఫ్టీ, ఫీట్, బ్రాంచ్‌ల్లో పని చేస్తున్న నాయకులను మాత్రమే ఈ (రీజియన్ స్థాయి) స్ట్రక్చర్ మీటింగ్‌కు ఆహ్వానం ఉన్నది. దాని మేరకు ఆర్జీ3 ఏరియాలోని నాయకులతో వెళ్లడం జరిగిందని ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య అన్నారు. అదే విధంగా అధిష్టానం ఆదేశాల మేరకు నాయకుంతా కలిసి పని చేయాలని అన్నారు. బుధవారం జరిగిన సమావేశంలో లేని కమీటిలోని నాయకులతో మారో మారు సమావేశంను వెనక ముందు నాయకత్వం పెడుతుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరు గుర్తించాలే తప్పా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టవద్దన్నారు. అందరు కలిసి రాబోయ్యే రోజుల్లో యూనియన్‌ను గెలిపించడంకు అధిష్టానం ఆదేశాల మేరకు నాయకుంతా కలిసి పని చేయాలి ఆర్జీ3 ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య అన్నారు.

## ఈ నెల 8న రాజన్న ఆలయం మూసివేత

*వేములవాడ, ప్రభాతవార్త :*

ఈ నెల 8వ తేదీన చంద్రగ్రహణం సందర్భంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయాన్ని మూసివేయనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి డి.కృష్ణప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రగ్రహణం సందర్భంగా 8వ తేదీ మంగళవారం నాడు ఉదయం 3 గంటల నుండి 3.15 నిమిషాల వరకు మంగళవాయిద్యాలు, 3.15 నుండి 3.45 వరకు సుప్రభాత సేవ, 3.45 నుండి 4 గంటల వరకు ఆలయశుద్ధి, 4 గంటల నుండి 5.30ని.ల వరకు ప్రాత:కాల పూజలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2.38 నుండి సాయంత్రం 6.18 ని.ల వరకు చంద్రగ్రహణం సందర్భంగా ప్రాత:కాల పూజ అనంతరం ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలు మూసివేస్తారు. గ్రహణం విడిచిన అనంతరం పుణ్యాహవచనం, సంప్రోక్షణ అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శన సౌకర్యం కల్పిస్తారు. రాత్రి జ్వాలాతోరణం అనంతరం స్వామివారికి మహాపూజ నిర్వహిస్తారు.

## 42 మందిని ఉచిత కంటి శస్త్ర చికిత్సల కోసం రేకుర్తికి తరలింపు

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



మండలంలోని కొత్తపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ విజన్ కేర్ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం నుంచి 42 మందిని ఉచిత కంటి శస్త్ర చికిత్సల కోసం రేకుర్తికి తరలించామని, వారికి ఉచిత రవాణా, భోజన వసతులు కల్పించామని అధ్యక్షులు లయన్ పూదరి దత్తాగౌడ్ తెలిపారు. నేత్ర సమస్యలతో బాధ పడుతూ చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులతో ఉన్న నిరుపేదలకు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. సహకరిస్తున్న ఆసుపత్రి వైస్ చైర్మన్ లయన్ చిదురు సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ పెద్దపల్లి ఎలైట్ అధ్యక్షులు లయన్ సంపత్ రావు, కార్యదర్శి లయన్ సతీష్ రెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ శీలారపు సత్యం, క్లబ్ సీనియర్ నాయకులు లయన్ కావేటి రాజగోపాల్, లయన్ డాక్టర్ అజీజ్, లయన్ భూతగడ్డచందు ఉన్నారు.

## అమ్మభగవాన్ సేవా సమితి ఆధ్వర్యంలో పూజలు

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కేజియన్ ఫంక్షన్ హాల్లో అమ్మ భగవాన్ సేవ సభ్యులు నర్ల పద్మ-సంపత్ ఆధ్వర్యంలో అమ్మ భగవాన్ మహిళల యజ్ఞం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమ్మ భగవాన్ దసజీ దీవి హాజరై కార్యక్రమానికి హాజరైన నియోజకవర్గం మహిళలకు జ్ఞాన బోధన చేశారు. అనంతరం కార్తిక మాసం సందర్భంగా దీపోత్సవం నిర్వహించారు. ఆనంతరం మహిళాలను అమ్మభవన్ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అమ్మ భగవాన్ దసజీ దీవి భక్తులకు ఉపదేశం ఇచ్చారు. కుటుంబానికి మహిళ కేంద్ర బిందువు అని మహిళ లోపట దాగి ఉన్న ఆత్మదిక శక్తి బయటకు తీసుకువచ్చి తన కుటుంబాన్ని తను కాపాడుకోవాలని,మహిళల మనసులో దాగి ఉన్న బాధలను మానసిక ఒత్తిడిని తొలగించేందుకు భగవాన్ సేవా సంస్థ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. నవంబర్ 07 నుంచి డిసెంబర్ 03 వరకు సత్య లోకంలో సోమ దీక్ష నిర్వహిస్తున్నామని ఈ దీక్షను భక్తులందరూ ఆన్లైన్లో వీక్షించగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడెపు శ్రీదేవి,ఎంపీటీసీ మాదాసి సువర్ణ,అమ్మ భగవాన్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటా

**- తెరాసా సీనియర్ నాయకుడు పాతపల్లి ఎల్లయ్య యాదవ్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటానని తెరాసా సీనియర్ నాయకుడు పాత పల్లి ఎల్లయ్య యాదవ్ చెప్పారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఏరియా వర్క్‌షాప్‌ను సందర్శించి అక్కడ కార్మికులతో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని ఎల్లయ్య యాదవ్ తెలిపారు. రామగుండం నియోజక వర్గంలో గత 30 సంవత్సరాల నుంచి ప్రజలకు తానెన్నో సేవలు చేశానని చెప్పారు. మూడు సార్లు కార్పొరేటర్‌గా చేసిన అనుభవం తనకుందని చెప్పారు. అంతేగాకుండా ఫ్లోర్ లీడర్‌గా పని చేశానని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే బరిలో ఉంటానని స్పష్టం చేశారు. ప్రజలకు ఎప్పుడూఅందుబాటులో ఉంటూ వాళ్ల సమస్యలను పరిష్కరిస్తానని, తనను ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు.

## వొల్వో డంప్ ట్రక్ శిక్షణ ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి సిఎస్ఆర్‌లో భాగంగా నిరుద్యోగ యువతకు ఓసిపిల్లో నడిచే భారీ యంత్రాలు వొల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవం గోదావరిఖని జవహార్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో గురువారం చేపట్టారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ హాజరై పచ్చ జెండా ఊపి శిక్షణను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణను ప్రత్యేకించి హెవి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి అర్హత గల నిరుద్యోగ యువతకు ఉపాధి, జీవనోపాధి కల్పించేందుకు సింగరేణి సిఎస్ఆర్ నిధులతో వివిధ ఏరియాల్లో దరఖాస్తు చేసుకున్న అర్హత గల అభ్యర్థులకు టెక్నికల్ ట్రైనింగ సెంటర్ (టిటిసి) ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల అభ్యర్థులను ఎంపిక చేసి మొదటి బ్యాక్ 52 మందిని, రెండవ బ్యాచ్ 43 మందికి, మూడవ బ్యాచ్‌కి 49 మందికి 18 రోజులు ఎంవిటిసిలో బేసిక్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని, తదుపరి వొల్వో డంప్ ట్రక్ మీద 12 రోజులు ప్రాక్టికల్ శిక్షణలో భాగంగా మెళవకులను నేర్పించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 1 ఏరియా ఉపాధ్యక్షులు గంధ్ర దామోదర్ రావు, సిఎంఓఎఐ అధికారుల సంఘం అధ్యక్షులు పొనగోటి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, టిటిసి డిజిఎం వెంకట రమణ, విటిసి మెనేజర్ దేనిల్ కుమార్, వొల్వో కంపెనీ మెనేజర్ హరిబాబు, శ్రవణ్ కుమార్, రామయ్య, స్వామి తదితరులున్నారు.

## యువతను తప్పుదోవ పట్టిస్తున్న మోడీ ప్రభుత్వం

**- ఢిల్లీలో డివైఎఫ్ఐ నేతల నిరసన**

గోదావరిఖని, ప్రభాతవార్త.




దేశం కోసం, ధర్మం కోసం అంటూ యువతను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తుందని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొంటు సాగర్ అన్నారు. నిరుద్యోగులపై కేంద్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణి వీడనాడాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం పార్లమెంట్ ముట్టడిలో భాగంగా జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రెండోసారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ప్రతీ సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి బడా కార్పొరేట్‌సంస్థల యాజమాన్యాల లబ్ధి కోసం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ ఉన్న ఉద్యోగాలను ఊడదీస్తుందని వారు మండిపడ్డారు. కేంద్ర మంత్రులు అవగాహన లోపంతో నిరుద్యోగులను కించపరిచే విధంగా పీజీలు చదివిన వారిని పకోడీలు వేసుకోవాలని, డిగ్రీలు చదివిన వారు దోషలేసుకోమనడం దుర్మార్గమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను దేశ యువతకు వినిపించడానికై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి క్రిష్ణ కుమార్, మొగిలిచర్ల సురేష్‌తోపాటు తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు.

## మృతుని కుటుంబానికి బియ్యం వితరణ

ముత్తారం, ప్రభాతవార్త.

అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఉప్పు నంబయ్య ఇటీవల మృతి చెందగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీలు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, వార్డు సభ్యులు ఆకోజు అశోక్, బొనగాని రమేష్, మాజీ వార్డు సభ్యులు మండల రవీందర్, లక్కం ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు తోడేటి శంకర్, పుప్పాల కమలాకర్, మారుపాక మధూకర్, ఎడర్ల రవీందర్, గోవిండుదల రాజమల్లు, ఎడ్ల నర్సయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు వీరగోని అంజి ఉన్నారు.

## అన్ని దానాల్లో కెల్లా నేత్రదానం మిన్న

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



అన్ని దానాల్లో కెల్లా నేత్రదానం మిన్న పలువురు వక్తలు అన్నారు. అక్టోబర్ 24న జూలపల్లి గ్రామ నివాసి కాదాసి లక్ష్మణ్ (29)అనారోగ్యంతో మరణించగా, నేత్రదానం చేసిన నేత్రదాత సంస్మరణ సభను బుధవారం రాత్రి ఆయన స్వగృహంలో సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించి బంధు, మిత్రలుకు నేత్రదానంపై అవగాహన కల్పించి దాతకు నివాళి అర్పించారు. సమాజహితాన్ని కాంక్షించి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులకు దాత తల్లిదండ్రులు మధునయ్య లక్ష్మి, అక్కలు, బావలు భారత రమాదేవి, రవి, శంకలకు అభినందన పత్రం అందించారు. కార్యక్రమంలో నర్సింహచారి, మధుసూదన్ రెడ్డి, నాగన్న తదితరులున్నారు. శ్రవణ్ కుమార్, సాన రామక్రిష్టా రెడ్డి, ఎన్.రమేష్, డాక్టర్ బీష్మాచారి, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజేందర్‌లు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను అభినందించారు.

## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



లింగాల రైతు వేదిక నాగారం క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులకు వ్యవసాయ, ఉద్యానవ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంటలపై, కూరగాయల పంటలపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఉద్యానవ మండల అధికారి శ్రీకాంత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు విధానం, వాతావరణ పరిస్థితులు, నేలలు, సాగు యాజమాన్యం పద్ధతులు, ప్రభుత్వం అందించే సబ్సిడీ వివరాల గురించి రైతులకు వివరించారు. ప్రస్తుతం నూనె గింజల ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండటంతో ప్రభుత్వం ఆయిల్ పామ్ పంటల సాగుకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, ఆసక్తి గల రైతులు ఉద్యానవన అధికారి, వ్యవసాయ అధికారి, విస్తరణ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి రాచకొండ లక్ష్మి, వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్, పేరపల్లి సర్పంచ్ తొగరి అన్నపూర్ణ, వ్యవసాయాధికారి ప్రమోద్, వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్, రైతులున్నారు.

## ముత్తారం తెరాసా మండల మహిళా అధ్యక్షురాలుగా పప్పు స్వరూప

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల తెరాసా మహిళా అధ్యక్షురాలిగా పప్పు స్వరూప చంద్రమౌళి నియమితులయ్యారు. ఈ మేరకు ముత్తారం మండల తెరాసా మహిళా అధ్యక్షురాలిగా పప్పు స్వరూప చంద్రమౌళిని నియమిస్తూ జడ్పిటిసి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో నియామకపు ఉత్తర్వులను గురువారం అందజేశారు. పార్టీ చేపడుతున్న కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నందుకు ఆమెను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. తన నియమించిన జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు, సహకరించిన వారికి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్, జక్కుల ముత్తయ్య పటేల్, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్‌లు నెత్తెట్ల మహేందర్, మేడగోన సతీష్ గౌడ్, పులిపాక నగేష్, నాయకులు పప్పు చంద్రమౌళి, శ్రీనివాస్, రాపల్లి మల్లేష్, చల్ల సమ్మయ్య, పెయ్యల కుమార్ తదితరులున్నారు.

## ఎన్‌సిడి కిట్స్, ఆసరా పెన్షన్ కార్డుల అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.

మండలంలోని బిపి, షుగర్ వ్యాధి గ్రమస్థులకు ఎన్‌సిడి కిట్స్, బోధకాల వ్యాధి గ్రస్తులకు ఆసరా పెన్షన్ కార్డులను ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిని డాక్టర్ షణ్ముక ప్రియ, ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్, తహశీల్దార్ ఆర్.పద్మావతిలు గురువారం అందజేశారు. అదేవిధంగా ఆశా వర్కర్లకు డ్రెస్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, సర్పంచ్‌లు నెనె కుమార్, మేడగోని సతీష్, రాగమల్ల మహేందర్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైద్య సిబ్బంది లలిత, ఎం.శ్రీనివాస్, పి.శ్రీనివాస్, కిరణ్, కల్పన, జయప్రద, సునీత, స్రవంతి, రమ, కళావతి, దుర్గమ్మ, సునీత, పుష్ప తదితరులున్నారు

## కారోబార్ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షునిగా జక్కుల మల్లికార్జున్

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని గ్రామ పంచాయతీ కారోబార్ సిబ్బంది యూనియన్ నూతన కమిటీ వేశారు. అధ్యక్షునిగా జక్కుల మల్లికార్జున్, అక్కపాక ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా ఎన్ రెడ్డి సత్యనారాయణ, కార్యదర్శిగా దొంగల రజనీకాంత్, ప్రచార కార్యదర్శిగా తుండ్ల సతీష్, కోశాధికారి తుంగాని శంకరయ్య, సభ్యులుగా నగేష్, నాగభూషణం, అశోక్‌లను కమిటీలో నియమితులయ్యారు.

## మైదంబండ గ్రామంలో పోచమ్మకొలుపు

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని మైదంబండ గ్రామంలో పోచమ్మ కొలుపును గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారిని జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్, ఎంపిటిసి బియ్యాని శ్యామల సదానందం, సర్పంచ్‌లు ఎర్రం శారద సదానందం, నెత్తెట్ల మహేందర్‌లు దర్శించుకొని మొక్కులు చెల్లించుకొని ప్రజలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. వారి వెంట వార్డు సభ్యులు బియ్యాని తిరుమల మహేందర్, బియ్యాని ఓదెలు, బియ్యాని జగన్, ఎర్రం దేవమ్మ, నర్సింగం గ్రామ పెద్ద మనుషులు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి బియ్యాని వినయ్ కుమార్, ఎర్రం తిరుపతి, గ్రామ యూత్ అధ్యక్షులు ఎర్రం రవి తదితరులున్నారు.

## ఈ నెల 13న తెలంగాణ లేబర్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.




ఈ నెల 13న తెలంగాణ లేబర్ పార్టీరామగుండం నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని స్థానిక ప్రధాన చౌరస్తాలోని స్ఫూర్తి భవన్ ట్యాక్స్ స్టాండ్ వెనుక సిఐటియు ఆఫీస్ పక్కన నిర్వహించడం జరుగుతుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది గొర్రె రమేష్ తెలిపారు. గురువారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజక వర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమావేశానికి హాజరవుతారని, నియోజక వర్గంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై, అభివృద్ధి నిర్లక్ష్యంపై విస్తృతంగా చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పలువురు నాయకులున్నారు.

## నామినేటేడ్ ఇవ్వకుంటే రాజీనామా చేస్తాం

**- ప్రణాళిక సంఘం వైస్ చైర్మెన్ ను కలిసిన ఆశవాదులు**

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి జువ్వాడి వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ గిరిలో అవకాశం కల్పించకుంటే టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తామని చైర్మెన్ గిరిని అశిస్తున్న టిఆర్ఎస్ నాయకులు ప్రణాళిక సంఘం వైస్ చైర్మెన్‌ను బోయినిపల్లి వినోద్‌కుమార్‌ను కలిసివినతి పత్రం అందజేశారు. ఈ మేరకు మార్కెట్ గిరిని అశిస్తున్న ఆశవాహులు గుడిపాటి వెంకటరమణారెడ్డి, మచ్చ రమేష్, కొత్త గంగారెడ్డి, లోక రాజేశ్వర్ రెడ్డి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ఉద్యమంలోమొదటి నుండి పనిచేస్తున్నామని అన్నారు. చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ మార్కెటింగ్ చైర్మెన్ కు పంపిన ప్రతిపాదనలో తమ పేర్లు లేవని తమకు అవకాశం కల్పించకుంటే పార్టీకి రాజీనామా చేస్తామని హెచ్చరించారు.

## మునుగోడులో ఓటమి భయంతో
## టీఆర్ఎస్ నీచరాజకీయాలు

**- బిజెపి నాయకుల ఆరోపణ**


మంథని - ప్రభాతవార్త



మునుగోడులో అధికార టీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలవుతుందని తెలుసుకున్న ప్రభుత్వం, టీఆర్ఎస్ నాయకులు నీచరాజకీయాలకు పాల్పడుతున్నారని మంథని పట్టణ బిజెపి నాయకులు ఆరోపించారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా స్థానికేతర ఎమ్మెల్యేలు, మంత్రులు అక్కడే తిష్టవేసి మునుగోడు ప్రజలను, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారిని అడ్డుకోవటానికి బిజెపి రాష్ట్ర అధ్యక్ష/డు బండి సంజయ్ వెలుతుంటే పోలీసులు అక్రమంగా ఆయనను గృహనిర్భంధం చేశారని వారు ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోలీసులు అక్రమంగా బండి సంజయ్‌ని గృహనిర్భందం చేయటాని ్ని తాము ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు. టిఆర్ఎస్ నాయకులు మునుగోడు ఓటర్లకు ఎంత డబ్బు, మందు పంపిణీ చేసినను హుజూరాబాద్‌లో వచ్చిన ఫలితమే వస్తుందన్నారు. ఎన్నికల ప్రచారం ముగిసిన తరువాత ఇతర ప్రాంతాలకు చెందిన నాయకులు టిఆర్ఎస్ పార్టీ మినహా అందరిని పోలీసులు పంపించి వేసి ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా టిఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని వారు అన్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి ఓటమి భయంతోనే తమ నాయకుడు ఈటల రాజేందర్‌పైన దాడిచేశారన్నారు. బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి విజయం ఖాయం కావటంతో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పిచ్చిపట్టిన వారిలాగా ప్రవర్తిస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్ని జిమ్మిక్కులుచేసినా బిజెపి విజయాన్ని ఎవరూ ఆపలేరని వారు అన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఎడ్ల సదాశివ్, సీనియర్ నాయకులు పోతరవేన క్రాంతికుమార్, నాంపల్లి రమేశ్ భోగోజుశ్రీనివాస్, బోయిని నారాయణ, చిలువేరి సతీష్‌కుమార్, వేల్పుల సత్యం, సబ్బని సంతోష్, బూడిద రాజు, రేపాక శంకర్,రవి, దాసరి శ్రవణ్, ఎడ్ల సాగర్, పార్వతి విష్ణు పాల్గొన్నారు.

## లాలపల్లెలో కార్తీక ఉత్సవాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



కర్తీక మాస ఉత్సవాల్లో భాగంగా ఎలిగేడు మండలం లాలపల్లి శ్రీ హనుమాన్ దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కార్తీకదీపం సంబరాలు నిర్వహించారు. కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం భక్తులు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్ రద్దుకోసం ఢీల్లీస్థాయిలో పోరాటం చేస్తాం

**- ధరణితో నష్టపోతున్న రాష్ట్ర రైతన్నలు**

**- వినియోగ దారుల మండలి దక్షణాది రాష్ట్రాల ఉపాధ్యక్షుడు సుదర్శన్**

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ మూలంగా రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఎకరాల భూములు రిజిస్ట్రేషన్ కాకుండా అనేక రకాల చిక్కులతో రైతన్న పాలిట ఉరితాళ్లుగా ధరణి పోర్టల్ మారిందని దీనిని అడ్డుపెట్టుకుని అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహా రిస్తున్నారని రైతుల పాలిట గుదిబండలా మారిన ధరణి పోర్టల్ రద్దుకోసం ఢీల్లీస్థాయిలో పోరాటం చేయటానికి వినియోగదారుల మండలి దక్షణాది రాష్ట్రాల ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్ తెలిపారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అద్యక్షుడు సాంబరాజు చ క్రపాణితో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏతర్పాటు చేశారు. రాష్ట్రంలో ధరణి పోర్టల్ మూలంగా చాలా మంది రైతులు తమ స్వంత భూమిని విక్రయించుకోలని పరిస్థితిలో ఉందని ధరణి పోర్టల్ ద్వార రాష్ట్రంలో తమ దృష్టికి 16000వేలకు పైగా కేసులు వచ్చాయన్నారు. రాష్ట్రంలో 80శాతం రైతులు ధరణి పోర్టల్ మూలంగా ఇబ్బందులు పడుతున్నారని వీటిగురించి సంబంధిత రెవెన్యూ అదికారులు ఏలాంటి సమాధానం ఇవ్వటం లేదన్నారు. ధరణి పోర్టల్‌లో స్థానికంగా మార్పులు చేయటానికి ఏలాంటి అప్షన్లు ప్రభుత్వం ఇవ్వలే దన్నారు. తప్పుల సవరణలు చేయటానికి స్థానిక అధికా రులకు అవకాశం లేకపోవటంతో సమస్యలు అన్ని ఎక్కడి వక్కడే ఉన్నాయన్నారు. ధరణి సమస్య లతో అవసరాల నేపత్యంలో విక్రయించు కునే రైతులకు ఆశనిపాతంలా మారింద న్నారు. ధరణి సమస్యల మూలంగా రాష్ట్రంలో చాలామంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించటం కన్నా ధరణి పోర్టల్‌ను ప్రభుత్వం రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీనికోసం ఢీల్లీలోని కేంద్ర వినియోగ దారుల హక్కుల పరిరక్షణ అథారిటీలో ఫిర్యాదు చేయ నున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా మంథని మున్సిపల్ పరిధిలోని 997 సర్వే నంబర్‌లో ఉన్న 5.37 ఎకరాల భూమిలో ధరణి పోర్టల్‌ను ఉపయోగించుకుని అనేక సబ్‌డివిజన్ల దా ్వర 20మంది పేర మార్పిడి జరిగినట్లుగా తమకు కోయల్‌కార్ శైలజ ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. దీనిపైన కూడ తాము రెవెన్యూ అధికారులతో మాట్లాడటం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వినియోగ దారుల మండలి సంయుక్త కార్యదర్శి నల్ల రాజేందర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు కోయల్‌కార్ మౌనిక, హసన్‌పర్తి అధ్యక్షుడు రాయబారపు ప్రసాద్ పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను అరెస్టు చేయడం హేయమైన చర్య

**-బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్..**

మానకొండూరు,ప్రభాతవార్త :

మనుగోడులో బీజేపీ కార్యకర్తలకు అండగా ఉంటూ మనోధైర్యం కల్పించడం కొరకు బయలుదేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌ను పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య అని బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ అన్నారు. గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ను అక్రమంగా నిర్బందించడాన్ని నిరసిస్తూ భారతీయ జనతాపార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మానకొండూరు మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఎదుట నల్ల జెండాలతో నిరసన చేపట్టి, అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో అధికార టీఆర్ఎస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతి నిధులు ఎన్నికల నియమా వళి ఉల్లంఘించి అక్కడే తిష్ట వేసి ఓటర్లకు విచ్చల విడిగా డబ్బు, మద్యం పంపిణీ చేస్తూ అడ్డుకుంటున్న బీజేపీ



కార్యకర్తలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తు ప్రజాస్వామ్మాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. మునుగోడు నుండి టీఆర్ఎస్ పార్టీ మంత్రులను, ఎమ్మెల్యేలు ఎన్నికల కమీషన్ నియమావళిని తుంగలో తొక్కి ఓటర్లను ప్రభావితం చేయడం సిగ్గుచే ్టన్నారు. వేంటనే బండి సంజయ్ కుమార్ ను విడుదల చేసి వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజూవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కాల్వ చిరంజీవి, బీజేపీ మండల ఉపాధ్యక్షులు కంది రాజిరెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మార్కొండ రమేష్ పటేల్, సీనియర్ నాయకులు ఎండీ షకీల్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మర్రి ఆంజనేయులు, కార్యదర్శి మడ్డి రాకేష్, కిసాన్ మోర్చా మండల కార్యదర్శి పిన్నింటి రాజేందర్‌రెడ్డి, లక్ష్మీపూర్ పోలింగ్ బూత్ అధ్యక్షులు రాపాక లక్ష్మణ్, నాయకులు కోమల్ల తిరుపతి, రాపాక రమేష్, సనవేణి భూమయ్య, పిట్టల సంతోష్, ఎస్‌కే అంకూస్ పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీళ్లు రావటం లేదని సభ్యులు ఆందోళన

**సర్వ సభ్య సమావేశంలో సమస్యలపై నిలదీసిన సభ్యులు**

పెగడపల్లి - ప్రభాతవార్త :



మిషన్ భగీరథ నీళ్లు రావటం లేదని సర్వసభ్య సమావేశంలో సభ్యులు అధికారులను నిలదీశారు. పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ పెగడపల్లి మండలానికి గత 50 రోజుల నుండి మిషన్ భగీరథ నీళ్లు రావటం లేదని అధికారులు పట్టించుకోవటం లేదని సర్పంచ్‌లు వాపోయారు. సర్వ సభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు రావాలని రాని వారిపై చర్యలు తీసుకోవాలని ఎల్లాపూర్ ఎంపిటిసీ రవి సభ దృష్టికి తీసుకవచ్చారు. విరిగిన స్తంబాలను, లూజ్ వైర్లను సరిచేయటం లేదని, బోధకాలకు పెన్షన్ రావటం లేదని బతికపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభరాణి అన్నారు. సమావేశానికి డివిజన్ అధికారులు రావటం లేదని నంచర్ల సర్పంచ్ గోలి మహేంధర్ రెడ్డి అన్నారు. సర్వ సభ్యసమావేశానికి వైద్యాధికారి, తహసీల్దార్ రావటం లేదని ల్యాగలమర్రి ఎంపిటీసీ అంజయ్య అన్నారు. 108 వాహనాన్ని పెగడపల్లికి మంజూరు చేయాలని సభ్యులు కోరారు. అధికార సమావేశాలకు ఎంపిటిసీ సభ్యులను ఆహ్వానించటం లేదని, పెగడపల్లి ఎస్ఐ ప్రజా ప్రతినిధులకు గౌరవం ఇవ్వటం లేదని సుద్దపల్లి ఎంపిటిసి సభ్యులు సింగసాని విజయలక్ష్మి స్వామి వాపోయారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించాలని సభ్యులు కోరారు. ఎంపీపీ గోలి శోభ, జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు మాట్లాడుతూ నిబద్దతో అధికారుల పని చేయాలని, సమన్వయముతో పని చేసి మండలాన్ని అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, ఎంపిటీసీ సభ్యులు స్వాతి, అనసూర్య, శోభ, సుప్రియ, లచ్చయ్య, సర్పంచ్‌లు భాగ్యలక్ష్మీ, మహేంధర్ రెడ్డి, శంకర్, రాజేశ్వర్ రావు, రవి, శ్రీనివాస్, కొండయ్య, అధికారులు ఎంపిడివో పుల్లయ్య, నయాబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపివో మహేంధర్, ఎఈలు షంషీర్ అలీ, మధు, శ్రీనివాస్, విద్యాధికారి శ్రీనివాస్, పశు వైద్య అధికారి విక్రమ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పవిత్ర, ఎపివో వేణు, ఎపియం సమత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామి కూలీలకు కూలి భీమా ప్రవేశపెట్టాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

రైతు భీమా మాదిరిగా ఉపాధిహామి కూలీలకు కూలీ భీమా ప్రవేశపెట్టాలని గ్రామాలలో కూలీలకు పనులు కల్పించి, పెండింగ్ తనాలు వెంటనే చెల్లించాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. మండలంలోని గ్రామాలలో ఉపాధిహామి కూలీలకు వెంటనే పనులు కల్పించి, గత మూడు నెలల క్రితం చేసిన పనులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని, రైతు బీమా మాదిరిగా ఉపాధిహామి కూలీలకు కూలీ భీమా సౌకర్యం కల్పించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం డిబిఎఫ్ ఆధ్వర్యంలో కూలీలకు పనులు కల్పించాలని పెండింగ్ వేతనాలను చెల్లించాలని ఆత్మకూరు ఎంపిడివో శ్రీనివాస్‌రెడ్డికి కూలీలతో కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ రెక్కలకష్టంపై ఆధారపడే కుటుంబాలకు వలసలను నివారించడానికి ఉన్న ఊళ్లో పని కల్పించాలనే ఉద్దేశంతో యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామి చట్టాన్ని తీసుకువస్తే, నేడు చట్టాన్ని అడుగడుగున ఉల్లంఘిస్తూ కూలీలకు పనులను కల్పించకుండా చేయడం సరైంది కాదని అన్నారు. మండలంలోని నాగయ్యపల్లి గ్రామానికి చెందిన కూలీలకు గత మూడు నెలల క్రితం చేసిన పనులకు నేటికి కూలీ డబ్బులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సంవత్సరంలో వంద రోజుల నుండి రెండు వందల రోజులకు పనిదినాలను పెంచాలని, 257 రూపాయల వేతనాన్ని 600 రూపాయలకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలువేరు బిక్షపతి, జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, జిల్లా కార్యదర్శి సిలువేరు వనశ్రీ, అక్కంపేట గ్రామ మాజీ సర్పంచ్ మాదాసి కుమారస్వామి, పోషయ్య, ఎలీశా, స్వప్న, కరుణ, సూరయ్య, చేరాలు, మంజుల, పెద్ద ఎత్తున వివిధ గ్రామాల ఉపాధిహామి కూలీలు పాల్గొన్నారు.



# ధరణి సమస్యలు పరిష్కరించాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ



దరణి సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం(ఏఐకేఎస్) హన్మకొండ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్ష కార్యదర్శులుగా ముమ్మిడి శ్రీకాంత్, ఎమ్.చుక్కయ్యలను ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు దరణి వల్ల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) హన్మకొండ జిల్లా నూతన కమిటీని 21మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్‌ను ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా ముమ్మిడి శ్రీకాంత్ ఉపాధ్యక్షులుగా బండి పర్వతాలు, జుర్రు సంపత్, రాజన్న, సర్కార్, జిల్లా ప్రధా కార్యదర్శిగా ఎమ్.చుక్క, సహాయ కార్యదర్శులుగా సంటి రవి, మేకిరి మోహన్‌రావు, కోశాధికారిగా బొల్లమ్ సాంబరాజు, జిల్లా కమిటీ సభ్యులుగా గుండెకారి మహేందర్, మడిగే నాగరాజు, కూస చిరంజీవి, హాసినా, నారాయణరెడ్డి, పాములపర్తి శ్రీనివాస్, కొయ్యడ సుమన్, సురమ్ నరేందర్‌రెడ్డి, ఉచిత స్వరూప, మాసం స్వరూప, బి.శారద, అల్లి సుమలత, రాములు భాగ్యలక్ష్మి, తాళ్ల శ్రీనివాస్, వెనుకంటి వీరస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## విద్యార్థుల సామర్థ్యంపెంచేందుకే తొలిమెట్టు కార్యక్రమం

శాయంపేట, నవంబరు3, ప్రభాతవార్త:



శాయంపేట మండలంలో ఎఫ్ఎల్ఎన్ ప్రధానోపాధ్యాయుల రివ్యూ మీటింగ్‌లో పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలను పెంచే విధంగా తొలిమెట్టు కార్యక్రమాన్ని అమలుచేయాలని, విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంచడానికి తగిన పాఠ్యప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఐఈ అండ్ సీవో రాధా పిలుపునిచ్చారు. శాయంపేట మండల జడ్పీహెచ్ఎస్ శాయంపేటలో ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈసందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఎస్.రమాదేవి మాట్లాడుతూ అర్థవంతమైన అభ్యసనతోపాటు పిల్లల హాజరుశాతాన్ని పెంచడానికి తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని సూచించారు. కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, స్కూల్‌కాంప్లెక్స్ హెచ్ఎం అనురాధ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రవీందర్, ఆర్పీ సంధ్య, ఆర్పీ శ్రీధర్ పాల్గొన్నారు.

## బాయ్స్‌హాస్టల్ నూతన వసతి గృహ సంయుక్త సంచాలకులుగా మధుకర్‌రావు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు3, ప్రభాతవార్త:



కేయూ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ బాయ్స్ హాస్టల్ నూతన వసతి గృహ సంయుక్త సంచాలకులుగా విశ్వవిద్యాలయ బయో కెమిస్ట్రీ విభాగం ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ కె.మధుకర్‌రావును నియమిస్తు రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ మధుకర్‌రావు 2013వ సంవత్సరంలో బయో కెమిస్ట్రీ విభాగంలో ఒప్పంద అధ్యాపకులుగా ప్రవేశించారు. డాక్టర్ మధుకర్‌రావు ప్రస్తుత సంయుక్త సంచాలకులు డాక్టర్ డి.రమేష్ నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ మధుకర్‌రావును అభినందించారు.

## కేఎల్‌రెడ్డికి ఎర్రబెల్లి సంతాపం

ప్రభాతవార్త ప్రతినిధి - హన్మకొండ:

సీనియర్ జర్నలిస్టు కంచర్ల లక్ష్మారెడ్డి(కేఎల్‌రెడ్డి 91) మృతిచెందడం పట్ల రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎ ర్రబెల్లి దయాకర్‌రావు సంతాపం ప్రకటించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కేఎల్‌రెడ్డి జర్నలిస్టుగా ఎక్కువ కాలం వరంగల్‌లోనే గడిపారన్నారు. నిరాడంబర జీవితాన్ని గడుపుతూ పత్రికా రంగానికి ఆయన అందించిన సేవలకు అతనితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త



ఎంసిపిఐయు ఐదవ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల నాయకుడు జన్ను రమేష్ అన్నారు. ఎంసిపిఐయు జాతీయ మహాసభలు ఈ నెల 12 నుండి 15 వరకు బీహార్ రాష్ట్రంలోని ముజోఫర్ నగరంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబందించిన కరపత్రాలను మండల కేంద్రం చెన్నారావుపేటలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంసిపిఐయు ఎల్లప్పుడు పేద ప్రజల పక్షాన ఉంటుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించే ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. జాతీయ మహాసభల్లో పలు అంశాలపై తీర్మాణం చేస్తున్నందున కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో తరళిరావాలన్నారు. ఈ సమావేశంలో ముర్రి శ్రీను, రాజిరెడ్డి, బుజ్జమ్మ, శేఖర్, సాంబయ్య, అచ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నూతన టెక్నాలజిపై పట్టు సాధించాలి

చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త



కళాశాలకు వచ్చే విద్యార్థులంతా నూతన టెక్నాలజీపై పట్టు సాధించేందుకు కృషి చేయాలని వాగ్దేవి కళాశాల డైరెక్టర్ డా.వాహినిదేవి అన్నారు. స్థానిక ముగ్దుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థులకు గురువారం ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రెసిడెంట్ నర్సింహారెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదవడం అంత ఆశామాషి కాదన్నారు. రోజు రోజుకు విద్యా ప్రమాణాలు పెంచుకొని లక్ష్యాల వైపు అడుగులు వేయాలన్నారు. చదువుతో పాటు సాంస్కృతిక క్రీడా రంగాల్లో రాణిస్తూ నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. అన్ని రంగాల్లో ప్రతిభ చాటితేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, డాక్టర్ పున్నం చందర్, హమీద్‌పాషా, మనోజ్‌కుమార్, రజినీకుమార్, జవహార్, సందాని, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## న్యూఫార్మసీ నూతన వసతి గృహ సంయుక్త సంచాలకులుగా సంగీత్‌కుమార్

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు3, ప్రభాతవార్త:



కేయూ విద్యారణ్య హాస్టల్(న్యూ ఫార్మసీ) నూతన వసతి గృహ సంయుక్త సంచాలకులుగా విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ ఎం.సంగీత్‌కుమార్‌ను నియమిస్తు రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ సంగీత్‌కుమార్ 2011వ సంవత్సరంలో ఫార్మసీ విభాగంలో ఒప్పంద అధ్యాపకులుగా ప్రవేశించారు. డాక్టర్ ఎం.సంగీత్‌కుమార్ ప్రస్తుత సంయుక్త సంచాలకులు డాక్టర్ బి.నాగరాజ్ నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ ఎం.సంగీత్‌కుమార్‌ను అభినందించారు.

## బాదితులకు మందుల కిట్ల పంపిణి

చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్యపేట గ్రామంలో పలువురు బాదితులకు మందుల కిట్లను గురువారం పంపిణి చేశారు. వివిధ రకాల వ్యాదులతో బాదపడుతున్న వారికి ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో ఎన్‌సీడీ మందుల కిట్లు మంజూరి అయ్యాయి. అట్టి మందుల కిట్లను స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఉప్పరి లక్ష్మీ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకునేకంటే ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలన్నారు. సకాలంలో మందులు వేసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శ్యామ్, సొసైటి డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, కోఆప్షన్ సభ్యుడు బానోతు దేవ్‌సింగ్, ఏఎన్ఎం కాంతి, సరిత, బర్ల యాకయ్య, లింగాల సారంగం, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర సుదర్శన్, ఎస్ఎంసి చైర్మన్ జాటోతు యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా నిర్మాణం అవుతున్న రైస్ మిల్లును తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్





**- అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామంలో కొత _గా నిర్మాణం అవుతున్న రైస్ మిల్లును అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిర్మాణం చేయాలని రైస్‌మిల్లు నిర్వాహకులకు సూచించారు. వరిధాన్యం కొనుగోళ్ల ప్రారంభమైన దృష్ట్యా రైస్‌మిల్లును తొందరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ సదానందం, ఆర్ఐ మధు తదితరులు ఉన్నారు.

# గ్రామీణ అభివృద్ధే దేశాభివృద్ధి

**- రైతులు అర్థికంగా అభివృద్ధి చెందాలి - కిసాన్ గ్రామీణ మేళాకు విశేష స్పందన**

**- కిసాన్ గ్రామీణ మేళా కన్వీనర్ సుగుణాకర్‌రావు**



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** దేశాభివృద్ధిలో గ్రామీణ ప్రాతాల పాత్ర కీలకమని కరీంనగర్ కిసాన్ గ్రామీణ మేళా కన్వీనర్ సుగుణాకర్‌రావు అన్నారు. స్థానిక పద్మనాయక కళ్యాణ మండపంలో కిసాన్ జాగరణ్ మంచ్ అధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న కిసాన్ గ్రామీణ మేళాను గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి భారతీయ కిసాన్ యూనియన్ అధ్యక్షుడు భూపిందర్ సింగ్ మాన్, గుని ప్రకాష్, గున్వంత్ పాటిల్, కరీంనగర్ డెయారీ చైర్మన్ రాజేశ్వర్‌రావు, జలపతిరావు, కిసాన్ మేళా కన్వీనర్ సుగుణాకర్‌రావులు ప్రారంభించారు. అనంతరం మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా కిసాన్ గ్రామీణ మేళా కన్వీనర్ సుగుణాకర్‌రావు మాట్లాడుతూ... పంట దిగుబడిని పెంచేందుకు ఎరువులు, క్రిమి సంహారక మందులను తక్కువగా వాడడంతో పాటు సేంద్రియ సాగు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులు అర్థికంగా అభివృద్ధి చెందాలంటే నూతన వ్యవసాయ పద్దతులు గురించి ఎప్పకప్పుడు తెలుసుకోవాలన్నారు. డెయిరీ యూనిట్‌తో పాటు పప్పు ధాన్యాలు, కూరగాయలు, సమీకృత వ్యవసాయం చేయాలని రైతులకు సూచించారు. వానాకాలంలో మాత్రమే వరి సాగు చేయాలని, రబీ సీజన్‌లో ఇతర పంటలు వేయాలన్నారు. భారతీయ కిసాన్ యూనియన్ అధ్యక్షులు భూపిందర్ సింగ్ మాన్ మాట్లాడుతూ... తెలంగాణ. పంజాబ్ రైతులు వరి పంట సాగు చేయడంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్య ఒకే విధంగా ఉందన్నారు. వ్యవసాయోత్పత్తులకు గిట్టబాటు ధర లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులకు ప్రభుత్వం ఇచ్చే పథకాల కంటే గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం విశ్రాంత వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రాటర్ జలపతిరావు మాట్లాడుతూ...యాంత్రీకరణ కారణంగా వ్యవసాయ రంగంలో కూలీల కొరత తీవ్రంగా ఉందని, దీంతో ఉత్పత్తి వ్యయం పెరిగిందని అన్నారు. నూతన వ్యవసాయ పద్దతులు రైతులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. కరీంనగర్ డెయిరీ చైర్మన్ సిహెచ్ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ... డెయిరీ యూనిట్ ద్వారా ఎక్కువ లాభాలు పొందవచ్చని అన్నారు. రైతులకు వ్యవసాయంలో జరుగుతున్న అధునిక పద్దతులను తెలుసుకేందుకు కిసాన్ మేళా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ మేళాలలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# జిడికె 7ఎల్ఇపి పర్యావరణ అనుమతులపై ప్రజాభిప్రాయ సేకరణ



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గురువారం జిడికె 7ఎల్ఇపి గని ముందున్న స్థలంలో 7ఎల్ఇపి మైన్ కోస ప్రజాభిప్రాయ సేకరణ, ఉల్లంఘన కేటగిరిలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యూనియన్ నాయకులు ప్రజల యొక్క అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజాభిప్రాయ సేకరణపై వచ్చిన అభిప్రాయాలను ఈ సందర్భంగా టిఎస్‌పిసిబి రామగుండం ఇఇఆర్‌ఓ బిక్షపతి రికార్డు చేశారు. ముందుగా జిడికె 7ఎల్ఇపి గని పూర్వాపరాలు, సింగరేణి సంస్థ పరంగా పరిసర ప్రభావిత వారికి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ తన నివేదికలో వివరించారు. వివిధ ఏరియాల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు, యూనియన్ నాయకులు, తమ అభిప్రాయాలను వివరించారు. సమావేశంలో ఎస్ఓటూజిఎం ఎస్.సాంబయ్య, ప్రాజెక్ట్ అధికారి మోహన్ రెడ్డి, వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ఎర్రన్న, డిజిఎం పర్స నల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, పర్యావరణ అధికారి రాజారెడ్డి, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, వివిధ పార్టీల, యూనియన్‌ల నాయకులు, పరిసర ఏరియాల ప్రజలు తదితరులున్నారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఈ సందర్భంగా గోదావరిఖని టూటౌన్ సిఐ వేణుగోపాల్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సమగ్ర సాక్ష్యాధారాలతో నేరస్థులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలి

**- రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో పరిశోధన చేసి సమగ్ర విచారణ చేపట్టి చట్టపరంగా సమగ్ర సాక్ష్యాధారాలతో నేరస్థులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ అధికారులతో పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర నిరూపనకు సాక్షాధారాలను పకడ్బందీగా సేకరించి నేరస్థులకు శిక్ష పడేలా చేయాలని, ప్రతీ కేసుపె అధికారుల పర్యవేక్షణ ఉండాలని అన్నారు. సిసి కెమరాల ఏర్పాటుకు కృషి చేయాలని, వాటి పని తీరు ఎల్లప్పుడూ పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఉన్నతాధికారులు అప్పగించిన విధులను అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించి ప్రజలలో పోలీసులపై నమ్మకం పెరిగేలా చూడాలని తెలిపారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని, రామగుండం కమీషనరేట్, తెలంగాణ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి అఖిల్ మహాజన్, సిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ రాజకుమార్, పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లోని ఎస్‌హెచ్‌ఓలు, ఐటి కోర్ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ రాము, సిబ్బంది ఉన్నారు.

# బ్యాంకు అధికారులు మండల స్థాయి సమన్వయ సమావేశం

**- అర్హులైన వారందరికీ బ్యాంకులు రుణాలు అందించాలి**

**- జడ్పీ సీఈవో గౌతంరెడ్డి**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నవంబర్ 1, 2022 నుండి 30 నవంబర్ 2022 వరకు చేపట్టిన జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమంలో భాగంగా, నోడల్ ఆఫీసర్ ఎంపిడివో పి.లచ్చాలు ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో బ్యాంకు అధికారులు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు మండల స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా బ్యాంకు అధికారులు కార్పోరేషన్ రుణాలు, బ్యాంకు రుణాలు, రిజర్వేషన్ల ఆధారంగా ఇచ్చే రుణాల గురించి ప్రజాప్రతినిధులకు వివరించారు. ఎవరైతే బ్యాంకుల ద్వారా రుణాలు పొందుతారో, సకాలంలో వాటిని నిర్ణీత గడువులోగా తిరిగి రెన్యూవల్ చేయించుకొని, మళ్లీ రుణాలను తిరిగి పొందాలని తెలిపారు. జడ్పీ సీఈవో గౌతంరెడ్డి మాట్లాడుతూ జిల్లాలకు, మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న బ్యాంకు రుణాలు తీసుకొని జీవితంలో గొప్ప స్థాయిలో అభివృద్ధి చెందాలని మాట్లాడారు. అర్హులైన వారందరికీ బ్యాంకు అధికారులు నిబంధనల ప్రకారం లోను సౌకర్యం కల్పించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. ప్రధానమంత్రి మైక్రో ఎంటర్ ప్రైజెస్ పథకం కింద, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు నెలకొల్పాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. స్వయం సహాయక సంఘం సభ్యులకు లోను పరిమితి పెంచాలని బ్యాంకు అధిరులకు సూచించారు. అదేవిధంగా కొత్తగా పాస్‌బుక్ వచ్చినవారు, బ్యాంకు ద్వారా ఖచ్చితంగా వ్యవసాయ రుణాలను తీసుకోవాలని అన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రైతులకు బ్యాంకుల ద్వారా ఇచ్చే వ్యవసాయ రుణాల పరిమితిని పెంచాలని ప్రభుత్వ అధికారులను, బ్యాంకు అధికారులను కోరారు. లావన్ పట్టా భూములకు కూడా వ్యవసాయ రుణ సదుపాయం కల్పించాలని ఈ సందర్భంగా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడిగెల మానస రాజు, సిరిసిల్ల ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొమ్మటి రాజిరెడ్డి, తంగళపల్లి రైతుబంధు సమితి అధ్యక్షులు దోర్నాల జయరాంరెడ్డి, స్థానిక ఎంపీటీసీ కోడి అంతయ్య, వివిధ బ్యాంకుల అధికారులు, జిల్లా శాఖ మేనేజర్లు, మండలశాఖ మేనేజర్లు, ఐకెపి సిసిలు, వ్యవసాయ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మహిళా సంఘాల సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజోపయోగ, పర్యావరణ హిత పరిశోధన ప్రాజెక్టలను రూపొందించేలా విద్యార్థులను ప్రోత్సహించాలి

**- డిఇఓ మాధవి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సమాజోపయోగమైన, పర్యావరణ హిత పరిశోధన ప్రనాజెక్టలను రూపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్స హించాలని జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్, 50వ ఆర్‌బివిపి, ఎస్ఐసి 2022 ఇన్‌స్పైర్ అవార్డ్సు మనాక్ 22 ప్రదర్శనపై విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథులుగా హాజరై పలు సూచనలు చేశారు. అనంతరం 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ కరపత్రికను డిఇఓ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష సమన్వయ కర్త జె.శ్రీనివాస్, విషయ నిపుణులు సిహెచ్. మల్లేష్ గౌడ్, క్రిష్ణ మూర్తి, బి.ప్రసాద్‌లతో పాటు 155 మందికి పైగా జీవ, భౌతిక, రసాయన శాస్త్ర ఉపాధ్యాయులున్నారు.

